సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
శనివారం 23, నవంబర్ 2024 8 పేజీలు




# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ఎక్కడ..?

పెన్షన్లు, మహిళాశక్తి పాతబకాయిలు వెంటనే ఇవ్వాలి....

మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు



6లో




# 6 ఏజెన్సీ మండలాలకు ఒకే ఒక్క అగ్నిమాపక కేంద్రం

- అరకొర సిబ్బంది... పెరుగుతున్న అగ్ని ప్రమాదాలు
- గుండాల, టేకులపల్లి మండలాల్లో ఫైర్ స్టేషన్లను ఏర్పాటు చేయాలి

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్ )- ఇల్లందు , కారేపల్లి నియోజకవర్గాల్లోని ఆరు మండలాలకు కలిపి ఒకే ఒక్క అగ్నిమాపక కేంద్రం ఉండడంతో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలు భారీ మొత్తంలో ఆస్తులను నష్టపోవాల్సి వస్తున్నది.ఇల్లందు నియోజకవర్గంలోని ఇల్లందు,ఇల్లందు రూరల్, టేకులపల్లి, కామేపల్లి, పినపాక నియోజకవర్గం లోని గుండాల,ఆళ్ల పెల్లి, అదేవిధంగా వైరా నియోజకవర్గంలోని కారేపల్లి మండలాలకు కలిపి ఇలందు పట్టణంలో ఒకే ఒక్క అగ్నిమాపక కేంద్రం ఉండడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారు. దీని మూలంగా పొంచి ఉన్న అగ్ని ప్రమాదాలను నివారించలేకపోతున్నారు. ఏప్రిల్, మే, జూన్ మాసాల్లో ఎండలు తీవ్ర రూపం దాల్చి తద్వారా వీచే వడగాల్పులతో ప్రజలు అతలాకుతలం అవుతుంటారు. ఇల్లందు ఫైర్ స్టేషన్ పరిధిలో సుమారు 450 కు పైగా గ్రామాలు ఉన్నాయి.

2లో



# కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల పరిస్థితి అగమ్యగోచరం

- ఆంధ్రా దళారులు వరి ధాన్యం కొనుగోలు
  మాజీ మంత్రి హరీష్ రావు
- వ్యవసాయ మార్కెట్ సందర్శించిన బీఆర్ఎస్ నేతల బృందం
- ప్రజలు కేసీఆర్ పాలన బాగుందన్నారు

ఖమ్మం : కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతు కష్టం దళారి పాలైందని బీఆర్ ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఆరోపించారు. రూ.6500 రూపాయలు కూడ మద్దతు ధర పత్తికి రాలేదని, ప్రతి క్వింటాకు రైతుకు 1500 నష్టం వాటిల్లుతుంది ఆవేదన వ్యక్తం చేశారు. లక్షా ఇరవై వేల మెట్రిక్ టన్నులు కూడా పత్తి కొనలేదు మొత్తం దళారులకే పోతుందని మండిపడ్డారు. శుక్రవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో మాజీ మంత్రులు హరీష్ రావు, గంగుల కమాలాకర్, పువ్వాడ అజయ్, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు, సీనియర్ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పర్యటించారు.

2లో..



- దండకారణ్యంలో మళ్లీ ఎన్కౌంటర్
- పదిమంది మావోయిస్టుల మృతి
- ఎన్కౌంటర్ అనంతరం జవానుల విజయోత్సవ సంబరాలు
- మావోయిస్టుల పట్ల జీరో టాలరెన్స్ అంటున్న చత్తీస్గఢ్ సీఎం
- అధునాతన ఆయుధాలు స్వాధీనం




# కాల్పుల మోతతో దద్దరిల్లిన బెజ్జి అడవులు

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- దండకారణ్యం మరోసారి కాల్ఫల మోతతో దద్దరిల్లింది. 2026 మార్చి కల్లా మావోయిస్టులను పూర్తిగా లేకుండా చేస్తామన్న కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మాటలను నెరవేర్చే దిశగా భద్రతా బలగాలు దండకారణ్యాన్ని జల్లెడపడుతూ మావోయిస్టుల ఏరివేతను విజయవంతంగా కొనసాగిస్తున్నారు. ఛత్తీస్గఢ్ రాష్ట్రం సుకుమా జిల్లా బెజ్జి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం జరిగిన ఎన్కౌంటర్ లో 10 మంది మావోయిస్టులు మృతి చెందారు.

2లో



# డిసెంబర్ నాటికి బ్యాంబో క్లస్టర్ ఉత్పత్తులు ప్రారంభం

ఉపాధి హామీ ద్వారా నాణ్యమైన బ్యాంబో నర్సరీ ప్రారంభం

త్వరలోనే టూరిజం హబ్ గా మారునున్న కనకగిరిగుట్టలు

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

8వ పేజీలో...



# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు

కూలిలైన్ లోని 250 ఇండ్లలో పోలీసుల సోదాలు

కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం

కొత్తగూడెం క్రైమ్ ,సూర్య (మేజర్ న్యూస్ )- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కూలీలైన్లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించారు .కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం భాగంగా మొత్తం సుమారుగా 250 ఇండ్లలో సోదాలు చేశారు.సరిగా పత్రాలు లేకుండా నెంబర్ ప్లేట్లు లేని 16 వాహనాలను సీజ్ చేయడంతో పాటు 11 వాహనాలకు 2400/- రూపాయల జరిమానా విధించడం జరిగింది. ఇద్దరు బెల్ట్ షాపు నిర్వాహకుల నుండి సుమారుగా 14,000/- ల రూపాయల మద్యం సీసాలను సీజ్ చేశారు.

2లో

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు

మొదటి పేజీ తరువాయి



కూలీ లైన్ కాలనీ వాసులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక ,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మట్కా,జూదం,బెట్టింగ్,గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో సుమారుగా 100 మందికి పైగా పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## కాల్పుల మోతతో దద్దరిల్లిన బెజ్జి అడవులు

మొదటి పేజీ తరువాయి

మావోయిస్టులు ఒరిస్సా రాష్ట్రం మల్కన్ గిరి జిల్లా నుండి శబరి నదిని దాటి సుకుమా జిల్లాలోకి ప్రవేశిస్తున్నారనే పక్కా సమాచారంతో బెజ్జి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొరాజుగూడ, దంతేష్ పూర, నాగారం, భండారపదర్ గ్రామాల సమీపంలోని గుట్టల్లో మావోయిస్టులు ఉన్నారనే సమాచారం అందుకున్న డిఆర్జిఇ, సిఆర్పిఎఫ్ జవానులు అక్కడ సెర్చింగ్ ఆపరేషన్ జరుపుతుండగా వారిని చూసిన మావోయిస్టులు కాల్పులు జరపగా భద్రతా బలగాలు దీటుగా ఎదురు కాల్పులు జరిపాయి. ఈ ఘటనలో 10 మంది మావోయిస్టులు మృతి చెందారు. మిగిలినవారు గుట్టలను చాటు చేసుకుని పారిపోయారు. ఎన్కౌంటర్లో డివిసిఎం దూది మాసా, ఎసిఎం మడివి లక్మా, ఎసిఎం డోరో కోసి, పిఎల్జిఎ 8వ కంపెనీ కమాండర్ కతం కోసా, దూధి హుంగి లు మృతదేహాలను గుర్తించగా మిగిలిన వారిని గుర్తించాల్సి ఉందని పోలీస్ వర్గాలు తెలిపాయి. మరణించిన మావోయిస్టుల మృతదేహాలను జవానులు ట్రాక్టర్లపై గుట్టల కిందికి తీసుకువచ్చారు. మృతదేహాలను తీసుకువస్తున్న వారికి రక్షణగా రహదారికి ఇరువైపులా జవానులు మొహరించారు. ఈ ఘటనలో ఏకే 47 ఇన్సాస్ ఎస్ ఎల్ ఆర్ వంటి అధునాతన ఆయుధాలను జవానులు స్వాధీనం చేసుకున్నారు. పారిపోయిన మావోయిస్టుల కోసం సెర్చింగ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఎన్కౌంటర్ అనంతరం జవానులు బెజ్జి పోలీస్ స్టేషన్ కు చేరుకోగా వారిని ఎస్పీ కిరణ్ చౌహాన్ అభినందించి మిఠాయిలు పంచారు. విజయోత్సవంతో డీజే పాటలకు నాట్యం చేశారు. గత రెండు నెలలుగా దండకారణ్యంలో జరుగుతున్న ఎన్కౌంటర్లలో మావోయిస్టులు తీవ్రంగా నష్టపోతున్నారు. కీలక నేతలను కోల్పోతూ కుదేలు అవుతున్నారు. ఐదు రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న దండకారణ్యాన్ని సేఫ్ జోన్ గా ఉపయోగించుకుంటున్న మావోయిస్టులకు ప్రస్తుతం అక్కడ నిలువ నీడ లేకుండా ఉన్నచోట ఉండకుండా పరుగులు పెడుతున్నారు. పోలీసుల నిఘా నుండి తప్పించుకోలేక ఎన్కౌంటర్లలో మృత్యువాత పడుతున్నారు. 2024 జనవరి నుండి ఇప్పటివరకు ఎన్కౌంటర్లలో 212 మంది మావోయిస్టులు మృతి చెందారు. అడపాదడపా మావోయిస్టులు కొన్ని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినప్పటికీ అవి కవ్వింపు చర్యలుగానే మిగులుతున్నాయి. శుక్రవారం బెజ్జి అడవుల్లో జరిగిన ఎన్కౌంటర్ ఘటనకు చతిస్గడ్ ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. భద్రత బలగాలను అభినందించారు. నక్సలిజం పట్ల తమ ప్రభుత్వం జీరో టాలెంట్ విధానం పై పనిచేస్తుందని బస్తర్ లో అభివృద్ధి, శాంతి, పౌరుల భద్రతే తమకు ప్రధాన ప్రాధాన్యత అని ఆయన తెలిపారు.

## సిపిఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం

### సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** గురువారం రాత్రి అమేర్ద గ్రామం, అంబేద్కర్ నగర్ లో, సీతారాంపురంలో అక్కినపల్లి నాగేంద్రబాబు అధ్యక్షత సిపిఐ శాఖ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ మండల కార్యదర్శి,అనంతనేని సురేష్ మాట్లాడుతూ పార్టీ పుట్టి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా గ్రామాల్లో సిపిఐ పార్టీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని దీనికోసం పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్న లేకున్నా పేద ప్రజల సంక్షేమం కోసం సిపిఐ పార్టీ ఎల్లప్పుడు వారికి అండగా పనిచేస్తుందని అందుకోసం పార్టీని ఆదరించాలని వారు పిలుపునిచ్చారు. యువత ముందుకు రావాలని పార్టీ నిర్మాణం కోసం పనిచేయాలని దీని కోసం పెద్ద ఎత్తున గ్రామాల్లో కదలిక తీసుకురావాలని, యువత రాజకీయాలకు వచ్చినప్పుడే పార్టీ బలంగా ఉంటుందని పిలుపునిచ్చారు,అనంతరం శాఖ సమావేశంలో 11 మందితో సిపిఐ పార్టీ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి, రాయపూడి రాజేష్, ఈనపల్లి పవన్ సాయి, అక్కనపల్లి నాగేంద్రబాబు,%ంఎ%, షబ్బీర్, కనితం ఉపేందర్, సప్క రాజబాబు, పోడియం బోడయ్య, సప్క పెద్ద వెంకటేశ్వర్లు, వాసం వెంకటేశ్వర్లు,సప్క మెర్ర బాబు, జోగి ఆదిలక్ష్మి,సప్కముత్తయ్య, ఊకె గంగమ్మ సిపిఐ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 6 ఏజెన్సీ మండలాలకు ఒకే ఒక్క అగ్నిమాపక కేంద్రం

మొదటి పేజీ తరువాయి

ఆయా గ్రామాల్లో నివసించే ప్రజలకు ఇల్లందులో ఏర్పాటైన ఒకే ఒక అగ్నిమాపక కేంద్రం సేవలు అందించవలసి వస్తున్నది. ఈ మధ్యకాలంలో బుద్ధారం తండా, బొంబాయి తండా గిరిజన గ్రామాల్లో జరిగిన భారీ అగ్ని ప్రమాదం మూలంగా అక్కడి ప్రజలు తీవ్ర నష్టాన్ని చవిచూశారు. ఇల్లందు పట్టణానికి సుదూరం గా కీకారణ్యంలో నివసిస్తున్న ప్రజలకు ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే అందుబాటులో ఉన్న బిందెలు, కుండలతో నీళ్లు తీసుకువచ్చి ఆర్పవలసి వస్తున్నది. సమాచార వ్యవస్థ వేగంగా ఉన్నప్పటికీ, రవాణా సౌకర్యం లేని గ్రామాల్లో నివసించే ప్రజల వద్దకు ఫైర్ వాహనం వెళ్లలేకపోతున్నది. ఒకవేళ అష్ట కష్టాలు పడి తీరా అక్కడికి వెళ్లినా బూడిదను మాత్రమే చల్లార్చి రావడం జరుగుతుంది. భౌగోళికంగా అడవులు వాగులు విస్తరించిన ఏజెన్సీ మండలాల్లో ఫైర్ ఇంజన్ అందుబాటులో లేక అక్కడ ప్రజల ఇండ్లు, ఆస్తులు బస్మీపటలమైన సందర్భాలు కూడా అనేక ఉన్నాయి. గడ్డి గుడిసెల సంఖ్య తగ్గినప్పటికీ ఇళ్లలో షార్ట్ సర్క్యూట్, మొక్కజొన్న, పత్తి, సుబాబుల చెట్లలో అనేక అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. కాబట్టి వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే టేకులపల్లి, గుండాల మండలాల్లో ఫైర్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### సిబ్బంది కొరత ఉంది.... ఫైర్ ఆఫీసర్ మేదరమెట్ల నవీన్



ఇదిలా ఉండగా నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ఏకైక అగ్నిమాపక కేంద్రం లో సిబ్బంది కొరత కూడా ఉంది. ప్రస్తుతం ఒక ఫైర్ ఆఫీసర్, ఇద్దరు డ్రైవర్లు, ఇద్దరు కానిస్టేబుళ్లు, ఇద్దరు జమ్మే దార్లు కలిపి మొత్తం 13 మంది స్టాప్ ఉన్నారు. ఇంకా ఒక డ్రైవర్ పోస్ట్, ఇద్దరు కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని భర్తీ చేయడం కోసం పై అధికారులకు నివేదించినట్లు ఫైర్ ఆఫీసర్ నవీన్ తెలిపారు. అదేవిధంగా స్టేషన్ ముందు నేమ్ బోర్డు ను రోడ్డు విస్తరణలో భాగంగా ఆర్ అండ్ బి అధికారులు తొలగించారని, తిరిగి ఈ బోర్డును ఏర్పాటు చేయడం కోసం సింగరేణి జనరల్ మేనేజర్ కు లెటర్ రాసినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ఇల్లందు ఫైర్ స్టేషన్ లో ఒక ఫైర్ ఇంజన్, ఒక ఫైర్ బుల్లెట్ ఉన్నదని తెలిపారు. పై అధికారుల ఆదేశానుసారం స్టేషన్ పరిధిలోని గ్రామాలలో తిరుగుతూ అగ్ని ప్రమాదాలను ఇలా నివారించాలో ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల పరిస్థితి అగమ్యగోచరం

మొదటి పేజీ తరువాయి



రైతుల సమస్యను అడిగి తెలుసుకున్నారు. పంటకు గిట్టుబాటు ధర రావడం లేదని.. పెట్టుబడులు మాత్రం భారీగా పెట్టామని రైతులు బీఆర్ఎస్ నేతల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. కనీస ధర కల్పించడం లేదన్నారు. జెండా పాట సమయానికి ఎందుకు పెట్టడం లేదని అధికారులను రైతులు ప్రశ్నించారు. కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు పత్తికి గరిష్టంగా 11 వేలు, కనిష్టంగా 9 వేలు ధర పలికిందని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. బోనస్ మాట బోగస్ అయింది, మద్దతు ధర కూడా రావట్లేదన్నారు. ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టడం కుట్రలు చేయడం తప్ప కాంగ్రెస్ చేసింది జీరో అన్నారు. వరి, పత్తి పంట దళారుల పాలు అవుతుంది ప్రభుత్వం ఏమి చేస్తోందని ప్రశ్నించారు. రైతు బంధు లేని రుణమాఫీ లేని మద్దతు ధర లేదని రైతులు ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు పత్తికి గరిష్ట ధర పలికిందని ఇప్పుడు ఎందుకు ధర తగ్గింది ప్రశ్నించారు. పత్తి రైతులకు మద్దతు ధర రావాలి 500 బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం ను డిమాండ్ చేస్తున్నామన్నారు. సిసిఐ రైతుల దగ్గర కొనట్లేదు అర్ధరాత్రి సమయంలో దళారుల దగ్గర కొని సిసిఐ తప్పుడు లెక్కలు చూపిస్తుందని తీవ్రంగా విమర్శించారు. మిర్చి కి రూ. 13 వేలు కూడా రావట్లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు కోటలు చేతలు గడప దాటల్లేదని దుయ్యబట్టారు. జిల్లా మంత్రులు ఆధిపత్యం కోసం బాగా బిజీ అయ్యారన్నారు. ప్రజా సమస్యలను గాలి కొదిలి గొప్పలుకు పోతున్నారని విమర్శించారు. సన్నాలకు బోనస్ కూడా ఇవ్వట్లేదన్నారు. ఖమ్మం జిల్లాలో సన్నాలు 4 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం పండిందని, ఒక్క రైతుకు అయినా బోనస్ ఇచ్చారా మొత్తం దళారులు కొంటున్నారని ఆరోపించారు. ఆంధ్రా దళారులు వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి వాళ్ళ రాష్ట్ర కమిషనర్ మాటలకే తేడా ఉందన్నారు. మాజీ మంత్రి హరీష్ వెంట ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కొండబాల కోటేశ్వరరావు, చంద్రావతి, మాజీ జడ్పీ చైర్మన్ కమల్ రాజు, పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహగర్జన ఆత్మగౌరవ సభనుజయప్రదం చేద్దాంలి

### భద్రాద్రి కొత్తగూడెం మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్ రాజ్



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–** హలో మాల చలో హైదరాబాద్ నినాదంతో డిసెంబరు ఒకటిన జింఖానా మైదానం పేరేడ్ గ్రౌండ్ లో జరగనున్న మాలల సింహగర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పావులు రాజు పిలుపునిచ్చారు.. అందరిది కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా పట్టణము పల్లె ప్రతి మండలము నుండి మాలలు అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా సభలో పాల్గొనేలా మాలలు తరలి రావాలని కోరారు. బుధవారం భద్రాచలంలో పర్యటించిన అల్లాడి స్థానిక ఏ ఎం సి కాలనీ లో జరిగిన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన చేతుల మీదుగా మాలల సింహ గర్జన ఆత్మగౌరాన్ సంబంధించిన ఆల్ పోస్టర్లను ఆవిష్కరించారు.. ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దేగల శివ ,అల్లాడి సత్యవతి, చినిగిరి సుజాత,సునీత,జ్యోతి రత్నకుమారి, భరణి, శిరీష, పల్లపు ఆదిలక్ష్మి,గడదేసి సుధా,సుహాసిని, హంస వేణి,దాసరి సుబ్బలక్ష్మి, నాగమణి, కుసుని మంజువాణి, సాయి, పాల్గొన్నారు.

## బి టి పి ఎస్ ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించాలి - ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)–** హైదరాబాద్ లో జెన్కో విద్యుత్ సౌధాలో డైరెక్టర్(హెచ్ ఆర్ ) అజేయ్ ని కలసి బి టి పి ఎస్ లో భూమి కోల్పోయి తద్వారా ఉద్యోగ నియామకాలు పొందడం జరిగింది. కానీ గత ప్రభుత్వంలో కొందరి స్వార్ధ రాజకీయాల వలన కొంత మంది ఉద్యోగస్తులను మానసిక ఇబ్బందులకు గురిచేసి వారి నియామకాలను ఎటువంటి కారణాలను చూపకుండ నెల రోజులు ఆపి ఏమిచేయాలో అర్ధం కాక మరల తిరిగి, ఆపిన అందరికి నియామకాలు ఇవ్వటం జరిగింది. సీనియార్టీలో దానివలన నష్టం జరుగుతుందని కొందరు ఉద్యోగస్తులు స్థానిక పినపాక ఎం ఎల్ ఏ పాయం ని కలసి వారి బాధలని వివరించారు. ఆ విషయం పై స్పందించిన పాయం డైరెక్టర్ ని కలసి అందరికి ఒకే న్యాయం చెయ్యాలని వారి సమస్యలను వివరించారు. ఈ విషయం పై డైరెక్టర్ అందరికి ఒకే సీనియారిటీ కల్పిస్తామని అందరికి సమన్యాయం చేస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రచార రధాలు ప్రారంభం

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)** – రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశాల మేరకు ప్రజాపాలన విజయోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం విజయవంతంగా ప్రవేశపెట్టి అమలుపరుస్తున్న ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించేందుకు రెండు ప్రచార రథాలను అందుబాటులోకి తెచ్చారు. శుక్రవారం వాటిని ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, సుజాతనగర్ మండల పరిధిలో తహసిల్దార్ శిరీష ప్రారంభించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక మండలి కళాజాత బృందాలు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ఆట పాటలతో ప్రదర్శనలు ఇస్తూ ప్రజలకు వివరిస్తున్నారు.



## కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి లక్ష 30 వేల రూపాయలు అందజేసిన మాజీ జెడ్పిటిసి పైడి దంపతులు..

**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )** – మండల పరిధిలోని పట్వారిగూడెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయానికి మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు నాగమణి దంపతులు లక్ష 30 వేల రూపాయలను విరాళంగా అందజేశారు ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి పైడి మాట్లాడుతూ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరారు ఈ క్రమంలోనే ఆలయ నిర్మాణంలో భాగస్వామి వహించడం ప్రతి ఒక్కరు బాధ్యత అని అన్నారు.



## నవంబర్ 26న సూర్యపేట లో జరుగు టి ఎమ్మార్పీ ఎస్సీ వర్గీకరణ విజయోత్స బహిరంగ సభను జయప్రదం చేయండి - మేకల శ్యామ్ మాదిగ

**ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్)**– టిఎంఆర్పిఎస్ సుదీర్ఘ పోరాటం ఫలితంగా సుప్రీంకోర్టు తీర్పుతో ధర్మంతొ గెలిచిన ఎస్సీ వర్గీకరణ సందర్భంగా, తెలంగాణ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సూర్యపేట జిల్లాలో ఈనెల 26వ తేదీన ఎస్సీ వర్గీకరణ విజయోత్సవసభను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు దళితరత్న మేకల మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శు క్రవారం ఒక ప్రటనలో ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల నుండి జిల్లా వ్యాప్తంగా,అధిక సంఖ్యలో మాదిగ/ మాదిగ ఉపకులాల కార్యకర్తలు/ నేతలు/ పెద్దలు, పాల్గొని ఈ యొక్క భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.



## ప్రజా పాలన విజయోత్సవ కళాయాత్రను జండా ఊపి ప్రారంభించిన దమ్మాలపాటి

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)**– కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన 12వ నెలలో అడుగుపెడుతున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవ కళాయాత్ర జిల్లాలో ప్రారంభమైంది. అందులో భాగంగానే ఇల్లందుకు వచ్చిన ప్రజా పాలన విజయోత్సవ కళా రథయాత్రను శుక్రవారం ఇల్లందు మున్సిపల్ కార్యాలయంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు జండా ఊపి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన ప్రచార రథయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి బొమ్మర ముత్యం ఆధ్వర్యంలో పట్టణంలోని పలు కూడళ్ళలో ఆటపాటలతో కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు గాయకులైన బొమ్మర ముత్యం తోపాటు పమ్మి రవి, పాగి వెంకన్న, అమెరికా హుస్సేన్,వెంగళ కుమారి, వెంకట్ నకిరిక్కటి, గూగులోతు నీలాబాయిపాల్గొని పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ ప్రజలను అలరించారు. కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ అంకపాక నవీన్ కుమార్,మున్సిపల్ సిబ్బంది ఎండి అంజాద్, జి.ప్రకాష్, కళ్యాణ్, ఎం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## మైనారిటీ అభ్యర్థులకు గ్రూప్ –2లో ఉచిత మాక్ టెస్టులు

### మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండి యాకూబ్ పాషా

**కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్)**– తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహిస్తున్న గ్రూప్–2 ఉద్యోగ పరీక్షలకు హాజరుకానున్న మైనారిటీ అభ్యర్థుల కొరకు రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్ హైద్రాబాద్ వారు నిర్వహిస్తున్న ఉచిత ఆఫ్ లైన్ మాక్ టెస్ట్ ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి. యాకూబ్ పాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యొక్క మాక్ టెస్ట్ లు డిసెంబర్ నెల 2,3,9,10 తేదీలలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 29 తేదీ లోపు రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్ హైద్రాబాద్ తో పాటు తమ జిల్లాలలోని మైనారిటీ సంక్షేమ కార్యాలయాల్లో బయోడేటా, హాల్ టిక్కెట్ జిరాక్స్ లు జతపరచి సమర్పించాలన్నారు. ఇట్టి అవకాశాన్ని మైనారిటీ వర్గాలకు చెందిన ముస్లీం, క్రిష్టియన్, సిక్కు, జైన్, బౌద్ధ మరియు పార్సీలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు 8520860785లో సంప్రదించాలని తెలిపారు.



## హజరత్ నాగుల్ మీరా దర్గా షరీఫ్ ను సందర్శించి సేవ కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు






**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)**– స్థానిక డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, చరిత్ర, తెలుగు ,అర్థశాస్త్రం, ఇంగ్లీష్ విభాగాల ఆధ్వర్యంలో సంయుక్తంగా ఇల్లందు సమీపంలో గల సత్యనారాయణ పురం హజరత్ నాగుల్ మీరా మౌలచాన్ దర్గా షరీఫ్ ను శుక్రవారం నాడు సందర్శించారు. అనంతరం వారు దర్గా ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇల్లందు ప్రాంతంలో మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన దర్గాలో ప్రతి సంవత్సరం ఉర్సు,మొహరం, శ్రీరామనవమి ,వినాయక చవితి ఉత్సవాలను మతాలకతీతంగా నిర్వహిస్తారు. అయితే ఇక్కడ ప్రతి ఒక్కరు భక్తి భావంతో, స్వచ్ఛందంగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని , దర్గాలో సేవ కార్యక్రమాల్లో పాల్గొనే ఏ ఒక్కరు కూడా రూపాయి ఆశించకుండా నిస్వార్థంగా భగవంతుని సేవలో పనిచేస్తారని దర్గా నిర్వాకులుతెలియజేశారు. ఈ దర్గా సందర్శన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు దర్గాలో జరుగుతున్న కార్యక్రమాలను ఆసక్తిగా తిలకిస్తూ, దర్గా లో ఉన్న రకరకాల పూల మొక్కలు, పచ్చని ప్రకృతి వాతావరణం చూస్తూ ముద్దులయ్యారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రాంగణంలో ఉన్నటువంటి చెత్త చెదరంను తొలగించి తమ వంతుగా పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువ టూరిజం క్లబ్ కన్వీనర్ జి.శేఖర్ ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ టి. రాజు, తెలుగు శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ పి .వెంకటేశ్వర్లు, ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి నాగేశ్వరరావు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు .

## 26న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

### నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

### ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలి

### గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసి 200 రోజుల పనిని అమలు చేయాలి

### కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ల నాయకులు




**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)** – కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని వామపక్ష రైతు, కార్మిక, ప్రజాసంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం ప్రెస్ క్లబ్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు రైతు, కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్ ల వలన కనీస వేతనం ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, ఎనిమిది గంటల పని దినం హక్కులు వంటి హామీలను రద్దు కాబోతున్నాయని, ఈ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మిక సంఘాలు కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్నాయని గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఏడాది నుండి పలు రైతు సంఘాలు పోరాటాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఇండియన్ కౌన్సిల్ అగ్రికల్చరల్ రీసెర్చ్ పలు మల్టీ నేషనల్ కార్పొరేట్లతో వ్యవసాయ పరిశోధనల కోసం అనేక ఒప్పందాలు కుదుర్చుకుందినీ, ప్రభుత్వ రంగంలో ఎఫ్సీఐ సెంట్రల్ వేర్ హౌస్ కార్పొరేషన్ మార్కెట్ యార్డులను అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ కంపెనీలకు అద్దెకివ్వడం సరికాదన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర పాలకులు నాలుగు లేబర్ కోడ్ లాగా మార్చి అమలు చేయటానికి పూనుకుందన్నారు. వేతనాల కోడ్ చట్టంతో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానాన్ని తుంగలో తొక్కిందని చెప్పారు. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాలలో మరింత పెంచి దోపిడీకి హద్దు పద్దు లేకుండా బిజెపి ప్రభుత్వం చేసిందన్నారు. సుమారు 40 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులు ఈ లేబర్ కోడ్ లతో బానిసత్వంలోకి నెట్టబడ్డారని చెప్పారు. ఆహారము, ఆరోగ్యము, విద్య, ఉపాధి వంటి ప్రధాన హక్కులను కేంద్ర ప్రభుత్వం తమ జాబితా నుంచే తొలగించిందని అన్నారు. 13 నెలలపాటు నిరంతరంగా సాగిన రైతాంగ ఉద్యమం ప్రభావం వల్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవడం జరిగిందన్నారు. ఈనెల 26న కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిపారు. ఊఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ముత్యాల విశ్వనాథం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్, ఇఫ్టు జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు, ప్రజాసంఘాల నాయకులు అడుసుమల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, వీ పద్మజ, కొండబోయిన వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, శనగారపు శ్రీనివాసరావు, మద్దుల వీరమోహనరావు, రెహమాన్, వేములపల్లి శేఖర్, భూక్యా విజయ్, కొంగర అప్పారావు, ఖాజా, లాల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 23, నవంబర్ 2024

# లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాల



యము జరిగిన సమావేశంలో మాట్లాడారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఏడాది నుంచి పలు రైతు సంఘాలు పోరాటాలు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీ వంటి కార్పొరేట్ కంపెనీలకు అద్దెకివ్వడం సరికాదన్నారు. దేశంలో సుమారు 40 కోట్ల మంది అసంఘటిత రంగా కార్మికులు లేబర్ కోడ్ లతో బానిసత్వంలోకి నెట్టబడ్డారని, ఈ నాలుగు లేబర్ లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కరణను నిలిపివేయాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజుకు పెంచాలని సంయుక్త కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ నాయకులు కేంద్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్ లా వలన కనీస వేతనం, ఉద్యోగ భద్రత సామాజిక భద్రత, 8 గంటల పని దినం హక్కులు వంటి హామీలు రద్దు చేయాలన్నారు. ఈ 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని. కార్మిక సంఘాలు కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్నాయని గుర్తు చేశారు. సమస్యల సాధనకు ఈనెల 26వ తేదీన కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ ఉక్ల నాయక్, రైతు సంఘం జిల్లా నాయకులు గూగులోత్ రామ్ చందర్ నాయక్, మాస్ లైన్ ప్రజా పందా మండల కార్యదర్శి ధర్మపురి వీర బ్రహ్మచారి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కందుదుల వీరన్న, ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎట్టి నరసింహారావు, గుగు లోత్ రామ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శశిరాజ్ గౌడ్ 23 వ వర్ధంతి వేడుకలు

## నివాళులు అర్పించిన ఐ ఎన్ టి యు సి నేత కాజా గౌస్ మొయినుద్దీన్

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** దివంగత గోపగాని శశిరాజ్ గౌడ్ 23వ వర్ధంతి వేడుకలను ఇల్లందు పట్టణంలోని ఆయన నివాస గృహంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఐ ఎన్ టి యు



సి సెంట్రల్ కమిటీ కార్యదర్శి మహమ్మద్ ఖాజా గౌస్ మొయినుద్దీన్ శశిరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత శశిరాజ్ గౌడ్ ఇల్లందు పట్టణ ప్రజలకు సుపరిచితుడని, ఎవరికి ఏ కష్టం వచ్చినా రాజకీయ విభేదాలు మరిచి రాత్రి,పగలనకుండా వెళ్లి ఆదుకునే వాడని, ఆయన బాటలోనే తనయుడు గోపగాని రాజు గౌడ్ నడుస్తున్నారని అన్నారు. సేవ దృక్పథం గల ప్రతి ఒక్కరూ శశిరాజ్ గౌడ్ ను ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని గౌస్ మొయినుద్దీన్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, ఐ ఎన్ టి యు సి నాయకులు తోట వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చెకుముఖి టేలెంట్ టెస్ట్ లో మండల ప్రధమ బహుమతి గెలుచుకున్న షేక్ నాసియా టీం

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )–** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి చెకుముఖి టాలెంట్ టెస్ట్ లో షేక్ నాసియా టీం ఇంగ్లీష్ మీడియంలో మండల స్థాయిలో ప్రథమ స్థానం గెలుపొంది సత్తా చాటారు నాసియా టీంలో పాల్గొన్న ఎండి సుహానా, వేద వర్షిత, ప్రథమ స్థానంలో బహుమతులు అందుకొని చదువుతున్న పాఠశాలకు వన్నెతెచ్చారు ఈ క్రమంలోనే ఇంగ్లీష్ డిక్షనరీ, సర్టిఫికెట్లను గెలుపొందిన విద్యార్థినిలకు ఉపాధ్యాయులు అందజేశారు ఈ దిశలోనే తెలుగు మీడియంలో



చెకుముఖి టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్న పి యశ్వంత్ పదవ తరగతి, వైశాలి ఎనిమిదోవ తరగతి, మహేశ్వరి తొమ్మిదవ తరగతి విద్యార్థులు ప్రథమ స్థానం లో ప్రథమ బహుమతి గెలుచుకున్నారు ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థి, విద్యార్థినిలను పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ జి లక్ష్మీనరసింహారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలపరిధిలో ఉదయం 09:00 గంటల నుంచి 11:00 గంటల వరకు బృందావనం సబ్ స్టేషన్ లో మరమ్మతులు జరగనున్నాయని తెలిపారు. విద్యానగర్, నంద తండా, హౌసింగ్ బోర్డు, రాందాస్ తండా, చుంచుపల్లి తండా, ఎన్ కె నగర్, బధావత్ తండా, బాబు క్యాంప్, సర్వారం, కోయ గూడెం, రాములు తండా పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరిం చాలని కోరారు.

# భద్రాద్రి వాసికి దక్కిన అరుదైన గౌరవం

## ప్రముఖ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బుడగం శ్రీనివాస్ సతీమణికి ఆంగ్ల విభాగంలో డాక్టరేట్..

## కాకతీయ విశ్వవిద్యాలయం నుంచీ డాక్టరేట్ ప్రధానం చేసిన ఆచార్య నరసింహాచారి..

## డాక్టరేట్ పొందిన బుడగం మంజుల దేవికి అభినందనల వెల్లువ..



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు, టీపీసీసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు బుడగం శ్రీనివాస్ సతీమణి శ్రీమతి బుడగం మంజులా దేవికి అరుదైన గౌరవం లభించింది.."సాహిత అకాడమీ అవార్డు విన్నింగ్ నోవెల్స్ ఎతిమెటిక్ స్టడీ ఆఫ్ సెలెక్ట్ ఇంగ్లీష్ నొవెల్స్" అనే అంశంపై లోతైన పరిశోధన పూర్తిచేసి పరిశోధన తీతీస్ సమర్పించిన ఆంగ్ల విభాగ పరిశోధకురాలు బి, మంజుల దేవికి కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య నరసింహచారి డాక్టొరేట్ ప్రధానం చేశారు.పరిశోధకురాలు డాక్టర్ బి మంజులాదేవి పరిశోధన ఆధారంగా లింగ అణచివేత, పేదరికం, సామాజిక స్థాయి పెరుగుదల కోసం పోరాటం, పాత విలువలతో కొత్త విలువల మధ్య మెలుకువ వంటి అంశాలు ప్రతిబంబించటమే కాక భారతీయ సాంస్కృతిక సంక్లిష్టత, చారిత్రక సంఘటనలు, వర్గ విభజన వంటి విభిన్న అంశాలను ఈ రచనలు ప్రతిపాదించాయని, మంజుల దేవి రచనలు సాంఘిక, రాజకీయ, ఆర్థిక చారిత్రక అంశాలను అధికంగా విశ్లేషించనున్నా యని సీనియర్ ఆచార్యులు కె.పురుషోత్తం ఈ సందర్భంగా కొనియాడారు.పురస్కార గ్రహీత బుడగం మంజుల దేవి ఏజెన్సీ ప్రాంతం భద్రాచలం పట్టనానికి చెందిన ప్రముఖులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుడగం శ్రీనివాస్ సతీమణి గా అందరికి సుపరిచితురాలు..యల్లప్పుడు రాజకీయాల్లో ,వ్యాపారాలలో బిజీగా ఉండె భర్తకి మద్దతుగా– తోడుగా,కుటుంబ భాద్యతలను సక్రమంగా నిర్వర్తించే గృహిణిగా వుంటూనే, భర్త సహకారంతో ఉద్యోగ భాద్యతలను సక్రమంగా నిర్వర్తిస్తు ఇటువంటి అత్యున్నత పురస్కారాలు అందుకోవడం భద్రాద్రి వాసులకు గర్వకారణం అని పలువురు ప్రసంశల వర్షం కురిపిస్తున్నారు.. ధీనితో పాటు కుమారుడు కుమార్తేలని ఉన్నత విద్యావంతులుగా తీర్చి దిద్దడంలో తనవంతు కృషి యనలేనిదని ,ధాని ఫలితంగానే కుమారుడు రోహిత్ ఆస్ట్రేలియాలో సిగ్నల్ ఇంజనీర్ గా రైల్వేస్ లో ఉద్యోగం,కుమార్తే రిషిత ఇటీవలె ఉస్మానియా లో ఎంబిబిఎస్ పూర్తి చేయడము జరిగిందని పలువురు కొనియాడారు.

# మరుమూల గ్రామంలో వికసించిన ఆణిముత్యం





**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** ఏజెన్సీ మారుమూల ప్రాంతంలో పుట్టిన మట్టిలో మాణిక్యం, గిరిజన తండాలో వికసించిన ఆణిముత్యం, నిరుపేద కుటుంబంలో జన్మించిన గుగులోత్ సురేందర్ జూనియర్ లెక్చరర్ (మ్యాథమెటిక్స్) విభాగంలో ఉద్యోగం సాధించి ఔరా అనిపించాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని టేకులపల్లి మండలం, బద్ద తండాకు చెందిన గుగులోత్ సురేందర్ పట్టుదలతో చదివి, మ్యాథమెటిక్స్ విభాగంలో జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగం సాధించడం చూసి కుటుంబ సభ్యులు, తండావాసులు, టేకులపల్లి మండల వాసులు, అతని గురువులు హర్ష వ్యక్తం చేశారు. గురువారం టి.ఎస్.పి.ఎస్.సి ప్రకటించిన జూనియర్ లెక్చరర్ ఫలితాలలో మ్యాథమెటిక్స్ విభాగంలో జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగం సాధించారు.శుక్రవారం టేకులపల్లి మండలం కేంద్రంలో తన గురువు వైన టిఎస్టిటిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ గారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసున్నారు. ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ.. విద్యా పేదరికాన్ని జయించి, ఉన్నత స్థాయికి ఎదగడానికి గొప్ప ఆయుధమని అన్నారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ, నిబద్ధత ఉంటే పేదరికాన్ని జయించవచ్చని నిరూపించిన సురేందర్ నాయక్ అని అన్నారు. సురేందర్ విజయం, కమ్యూనిటీకి, మొత్తం సమాజానికి ప్రేరణ అని, అందరికి ఆదర్శం అని అన్నారు. సురేందర్ ని తన గురువు, సేవాలాల్ సేన నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ధరావత్ ప్రేమ్చంద్ నాయక్ గారు,సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా రవి రాథోడ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్ పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్‌కి సముచిత స్థానం కల్పిస్తాం





## ఉప ముఖ్య మంత్రి భట్టి, మహేష్ కుమార్

## మహిళా కాంగ్రెస్ సమీక్షా సమావేశం

**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్)–** కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచి ప్రజా సమస్యలను పార్టీ పటిష్టతలో తమ వంతు భాగస్వామ్యం అందించిన మహిళా కాంగ్రెస్ కు, కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎల్లవేళలా అండగా ఉంటామని తెలంగాణ రాష్ట్రఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాదులోని గాంధీభవన్ లో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు అధ్యక్షతన మహిళా కాంగ్రెస్ సమీక్షా సమావేశం నిర్వహిం చారు, ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఉప ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హాజరైయ్యారు. ఈ క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా బట్టి విక్రమార్క, మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన మహిళా కాంగ్రెస్ తరపున రాష్ట్ర వ్యాప్తంగా చేసిన పోరాటం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కూడా మహిళా కాంగ్రెస్ భాగస్వామ్యం అద్వితీయంగా ఉందని ప్రశంసించారు. తప్పకుండా మహిళా కాంగ్రెస్ లో పనిచేసిన మహిళా నాయకురాలకు సముచిత స్థానం అధిష్టానం కల్పిస్తుందని హామీ ఇచ్చారు. అనంతరం పలు సమస్యలతో పాటు నామినేటెడ్ పదవులు స్థానిక సంస్థల్లో జరిగే ఎన్నికలు తదితర అంశాలను దేవి ప్రసన్న నాయకులకు వివరించారు.ఈ సమావేశంలో అన్ని జిల్లాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్లు పాల్గొన్నారు.

## రాగిజావతో పౌష్టికాహారం పొందవచ్చు

**:-ప్రిన్సిపల్ శ్రీమతి యల్. నవీన జ్యోతి**





**వైరాసూర్యమేజర్ న్యూస్:-**
విద్యార్థినిలకు రాగిజావతో పౌష్టికాహారం లభిస్తుందని, స్థానిక వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎల్ నవీన జ్యోతి తెలిపారు. శుక్రవారము స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినిలకు ఉచిత రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, ఈ మధ్యకాలంలో కళాశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం పరీక్షలలో విద్యార్థినిలకు హిమోగ్లోబిన్ తగ్గడంతో రక్తహీనతతో బాధపడుతున్నారని తెలిసిందని ,ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది విరాళాలతో ఈరోజు నుంచి కళాశాల బాలికలకు ప్రతిరోజు రాగిజావ పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సౌకర్యాన్ని కళాశాల బాలికలు ఉపయోగించుకోవాలని తెలుపుతూ ,విద్యార్థినుల ఆరోగ్యం దృష్ట్యా ఇళ్లల్లో కూడా పౌష్టికారం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

## వైరా మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యావర్గం ఎన్నిక

**:-అధ్యక్షునిగా "వరికూటి"**



**వైరాసూర్యమేజర్ న్యూస్:-**
వైరా మండల పంచాయతికార్యదర్శుల సమవేసం మండల పరిషత్ కార్యలయం నందు జరిగింది. ఈ సమవేసం లో అన్ని పంచాయితిల కార్యా దర్శులు సమావేశంలో పాల్గొన్నారు. నూతన పంచాయితి కార్యదర్శులుకార్యవర్గం ఎన్నుకోవడముజరిగినది. అధ్యక్షునిగా : వరికూటి సురేష్ బాబు - గరికపాడుగౌరవ అధ్యక్షునిగా:చిట్టి పోతుల వెంకటేశ్వరరావు-గన్నవరంలిఉపాద్యక్షులు:-1.వేమాపురుషోత్తమరావు. లింగన్నపాలెం. కోటా సునీత -గొల్లపుడి ,ప్రధాన కార్యదర్శి :- కర్నాటి హేమలత. దాచాపురం. కోశాధికారి :- -ఉబ్బాన లక్ష్మణ్ రావు -వల్లాపురం,కార్యవర్గ సభ్యులు:- భారతీ. లక్ష్మీ పురం. , జూపుడి అజయ్ కుమార్ - అష్ణగుర్తి. కే. నిర్మల - గోవిందాపురం .చిన్న వేంకటారావమ్మ.ఖానాపురం. రవీంద్ర యాదవ్ - కొండకుడీమ. మానస భవాని -కొష్టాల . వి. అనూషా : నారపునేని పల్లి. హెచ్. వి. ప్రసాద్ రావు -పాలడుగు.సిహెచ్. నాగేశ్వరరావు - పుణ్యాపురం. యం.కృష్ణయ్యరెబ్బవరం.జి.ఆరుణ.సిరిపురం.శ్రీలత -తాటిపుడి. కార్యక్రమములొపాల్గొన్నారు.

## అవినీతి ఆరోపణలపై విచారణ జరిపించండి:- రాయల రాము



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**
మండల పరిధిలోని కుర్నవల్లి ప్రాథమిక సహకార సంఘం పై వస్తున్న అవినీతి ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను వెలికి తీయాలని అడిషనల్ కలెక్టర్ శ్రీజ ని జిల్లా కాంగ్రెస్ నాయకుడు రాయల రాము కోరారు.ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ శ్రీజ ఆకస్మిక తనిఖీ చేశారు.ఆ సమయంలో రాయల రాము అక్కడికి చేరుకొని గత పాలకుల సమయంలో ప్రజా ప్రతినిధుల సహకారంతో సిబ్బంది రైతుల కష్టాన్ని కోట్లలో కాజేసారని,యిట్టి విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి విచారణ చేపట్టగా,సజావుగా విచారణ జరగకుండా అడ్డంకులు సృష్టించి అవినీతి అక్రమాలు బయటికి పోకుండా కప్పిపుచ్చారని ఆయన తెలియజేశారు.కుర్నవల్లి సొసైటీ పై సెక్షన్ 51 ఎంక్వయిరీ జరిపించాలని రాయల రాము అదనపు కలెక్టర్ శ్రీజని కోరారు. ఈ విషయంపై ఆమె సానుకూలంగా స్పందించి తమ దగ్గర ఉన్న ఆధారాలను అందిస్తే విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## డాక్టర్ గంగరాజు సేవలు అభినందనీయం...

**-ఆర్టీసీ డి ఎమ్ రాజ్యలక్ష్మి**

**- పెద్ద కోరుకొండిలో దివ్యాంగులకు ఉచితంగా బస్సు పాసులు పంపిణీ చేసిన సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి**






**కల్లూరు సూర్య న్యూస్(నవంబర్22):**
పెద్ద కోరుకొండి గ్రామంలో దివ్యాంగులందరికీ ఉచితంగా బస్సు పాసులను ప్రతి సంవత్సరం అందజేస్తున్న డాక్టర్ వేణు గంగరాజు సేవలు అభినందనీయమని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం పెద్ద కోరుకొండి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మాజీ సర్పంచ్ వేము రత్తమ్మ ఆధ్వర్యంలో డాక్టర్ వేము. గంగ రాజు ఆర్థిక సహాయంతో అర్హులైన దివ్యాంగులకు ఉచితంగా ఆర్టీసీ బస్ పాసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన దివ్యాంగులందరూ బస్సు పాసులతో పల్లె వెలుగు ఎక్స్ప్రెస్ డీలక్స్ బస్సులలో 50శాతం రాయితీతో ప్రయాణించవచ్చునని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా గ్రామంలో అర్హులైన దివ్యాంగులందరికీ తన సొంత ఖర్చులతో బస్ పాసులను అందజేస్తున్న డాక్టర్ వేము. గంగరాజు ని ఈ సందర్భంగా ఆమె అభినందించారు. పెద్ద కోరుకొండ గ్రామంలో అర్హులైన దివ్యాంగులు అందరూ గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి ఆర్టీసీ వారు అందించే 50శాతం రాయితీతో కూడిన బస్సు పాసులను ఉచితంగా తీసుకుని వెళ్లారు. దివ్యాంగుల అందరూ ఈ సందర్భంగా దాత అయిన వేము గంగరాజుకి, వారి తల్లి మాజీ సర్పంచ్ వేము రత్తమ్మ కి,వారి తండ్రి వేము ఇసాక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర.ఆనందరావు, కంచి సాంసన్, దివ్యాంగుల గ్రామ అధ్యక్షులు వేమిరెడ్డి జానారెడ్డి, వడ్రానపు హరికృష్ణ, బెజవాడ నరసింహ, వేము మరియదాసు, బెజవాడ అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## హెూరెత్తిన సాయి సంకీర్తన

**- పెనుబల్లి సాయి పీఠంలో సాయి భజన**

**- డీఎస్సీ ఫలితాల్లో ఎంపికైన టీచర్స్‌కి సన్మానం ఆశీర్వాదం**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
సాయి శ్రీ సాయి జయ జయ సాయి, స్వామియే శరణమయ్యప్ప నాదాలతో పెనుబల్లి గ్రామంలోని ప్రజలు పరవశించి పోయారు. శ్రీ సాయి నామస్మరణతో గురువారం రాత్రి పెనుబల్లి గ్రామం పునీతమయింది. పెనుబల్లి సాయి పీఠం గురు సాయి బొర్రా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాయి భజన ఉత్సవానికి వియ్యం బంజర్, పెనుబల్లి గ్రామాల్లోని అయ్యప్ప స్వాములు, షిరిడి సాయి మాల ధారణ బాబాలు, భక్తులు, ప్రజలు, భారీగా హాజరై సాయి భజన మహెూత్సవాన్ని సాయి ప్రదం చేశారు. గణపతి, అయ్యప్ప స్వామి, షిరిడి సాయిబాబా, వెంకటేశ్వర స్వామి, శ్రీకృష్ణుడు, దుర్గామాత, శివుడు ఇతర దైవ దేవతామూర్తుల భక్తి గీతాలను ఆలపించగా భక్తులు, దీక్ష స్వాములు పరవశించి పోయారు. భక్తులు పెనుపల్లి సాయి పీఠంలో షిరిడి సాయిబాబా ను దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయినాథునికి హారతి అనంతరం అల్పహార దాతలు పోతురాజు రామారావు సాయి దంపతులు అల్పహారాన్ని మాల ధారణ దీక్ష స్వాములకు సమర్పించారు. ఈ సందర్భంగా సాయిబాబాలు, అయ్యప్ప స్వాములు డీఎస్సీ 2024 ఎస్జిటి టీచర్స్ గా ఎంపికైన బండి జమున, సంపెట రేణుక, గోదా వరలక్ష్మి, మిద్దె మల్లీశ్వరి లను శాలువాలు కప్పి సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వేముల సాంబశివరావు సాయి, మురళి సాయి, ఆర్. శ్రీనివాస్ రావు సాయి, ఆర్. అశోక్ సాయి, రాంబాబు సాయి, గోపాల రావు సాయి, రఘు సాయి, హరిష్ సాయి, భానుసాయి, కిరీటచారిసాయి, రోహన్ నాగ సాయి, శివ ప్రసాద్సాయి, బెజవాడ చంటి, బొర్రా వెంకటేశ్వర్లు, బొర్రా కృష్ణయ్య, నాగుల నాగేశ్వరావు, మల్లెల సతీష్, నరసింహారావు, సమ్మారెడ్డి రత్నబాబు,పొన్నూరు వెంకటేశ్వరావు, నాగ శ్రీనివాసరావు,

## పాడి గేదెలు మృతి



**చింతకాని సూర్య మేజర్ న్యూస్ :**
మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామం బొందుల సత్యనారాయణకు చెందిన రెండు పాడి గేదెలు విద్యుత్ షాక్ గురై మృతి చెందాయి. వివరాలు ఇలా ఉన్నాయి. బొందుల సత్యనారాయణ తన పాడి గేదెలను మేపేందుకు మున్నేరు పరివాహ్రాంతానికి తోలుకెళ్లాడు. నీళ్లు తాగేందుకు మున్నేరు నీళ్లలోకి వెళ్లి రెండు పాడి గేదెలు రైతులు మోటార్లకు బిగించిన విద్యుత్ వైర్ కు కరెంటు రావడంతో గేదెలు మృతి చెందాయి. మృతి చెందిన గేదెల విలువ లక్షన్నరకు పైన ఉంటుందని, జీవనాధారమైన గేదెలకు జీవనాధారం కోల్పోయానని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

## సాయినాధునికి ప్రత్యేక పూజలో మట్టా దయానంద్

**- ఘనంగా శ్రీ రాజస్థాయి మందిర సిల్వర్ జూబ్లీ వేడుకలు**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
శ్రీ రాజ సాయి మందిరం సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుండి సాయినాధునికి అభిషేకాలు, హెూమాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ పాల్గొని సాయినాధునికి పూజలు నిర్వహించారు. రాజ సాయి మందిర కమిటీ చైర్మన్ జెన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి మందిర మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు,చీకటి రామారావు, చీకటి చిన్న నరసింహారావు, రాజపోయిన కోటేశ్వరావు, కాంగ్రెస్ నాయకులు పంది వెంకటేశ్వరరావు, కీసరి శ్రీనివాస్ రెడ్డి, బొర్రా కోటేశ్వరావు, అలుగోజు చిన్నస్వామి, మేకతొట్టి కాంతయ్య,గోగినేని రమేష్, దొంతు మాధవ రావు, వై. సుబ్బారావు, మల్లెల రాజా, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో పెట్రోల్ ఔట్లెట్ బంక్ స్థల పరిశీలన చేసిన ఆర్డిఓ





**మధిర,సూర్య మేజర్ న్యూస్:**
మధిర మండల పరిధిలోని రాయపట్నం సమీపంలో పెట్రోల్ అవుట్ లెట్ బంక్ ఏర్పాటు చేయడం కోసం చేసుకున్న దరఖాస్తు పరిశీలనలో భాగంగా పెట్రోల్ బంకు కావలసిన స్థలం అనుకూలత ను శుక్రవారం ఖమ్మం ఆర్డీవో నరసింహారావు పరిశీలించారు. అదేవిధంగా మాటూరు క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు చెక్పోస్టును తనిఖీ చేసి కావలసిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మధిర తాసిల్దార్ రాంబాబు, రెవెన్యూ సర్వేయర్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ఎక్కడ.....

## -పెన్షన్లు, మహిళాశక్తి పాతబకాయిలు వెంటనే ఇవ్వాలి....

## -మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు







**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**
రెవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీల్లో ఉచిత బస్సు ప్రయాణం తప్ప అంతా తుస్సే నని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పేర్కొన్నారు.చింతకాని మండలం ప్రొద్దుటూరు, లచ్చగూడెం గ్రామాల్లో ఇటీవల మరణించిన భాధిత రైతులు బోజెడ్ల ప్రభాకర్,గూని ప్రసాద్ కుటుంబాలతో పాటు అక్రమ అరెస్ట్ అరెస్అయి జైలుజీవితం గడిపిన బారాస మండల పార్టీ అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య కుటుంబాలని ఆయన శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో హరీష్ రావు మాట్లాడుతూ మార్పు కావాలని తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుబంధు,బతుకమ్మ చీరలు,కేసిఆర్ కిట్,దళితబంధు, బీసీబంధు, న్యూట్రీషన్ కిట్ బందు చేసి పెద్ద మార్పు తెచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ 100రోజుల్లో ఆరుగ్యారెంటీలు అమలుచేస్తామని బాండ్లు పంచిన రేవంత్రెడ్డి, భట్టి విక్రమార్కలు ఏ ఒక్క హమీనీ అమలు చేయకుండా ఏడాది పాలన ఉత్సవాలు ఎలా చేస్తున్నారని ప్రశ్నించారు. కరోనా కష్టకాంలో సైతం రైతుబంధు ఇచ్చిన ఘనత కేసిఆర్దేనన్నారు. అక్కచెల్లెమ్మలకు నెలకు రూ.2500 ఇస్తానన్న రేవంత్రెడ్డి సర్కార్ ప్రతి అక్కచెల్లెమ్మకు రూ.27,500 బాకీ పడిందన్నారు. రేవంత్రెడ్డి దేవుళ్ళ మీద ఒట్లు పెట్టి వాగ్దానాలు చేప్పాలన్నారు. అవ్వతాతలకు నాలుగువేల పెన్షన్ ఇస్తానని, మహిళలకు మహిళా శక్తి ఇవ్వకుండా మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్ ఏపీలో చంద్రబాబు ను ఆదర్శంగా తీసుకుని బకాయితో సహా అక్కచెల్లెమ్మలకు అవ్వతాతలకు పధకాలు అమలుచే యాలన్నారు. అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని రాహుల్గాంధీ డిమాఒడ్ చేస్తుంటే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లో 100కోట్ల చెక్కు అదానీనుండి రేవంత్ ఎలా తీసుకున్నాడో డిల్లీ పెద్దలే చెప్పాలన్నారు. కేసిఆర్ 10ఏళ్ళ అధికారంలో అదానీని తెలంగాణలో అడుగుఎట్టన్విలేదని గుర్తుచేశారు.మాది ఇందిరమ్మ రాజ్యం, ప్రజాప్రభుత్వం



అని చెప్పే రేవంత్ సర్కార్ ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసిందని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడుతూ బారాస కార్యకర్తలను నాయకులను జైళ్లకి పంపుతుందన్నారు. పోలీసులు రాజ్యాంగానికి చట్టానికి లోబడి పనిచేయాలనివచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే నని కార్య కర్తలని ఇబ్బంది పెడితే సహించేది లేదని పెంట్యాల పుల్లయ్య అరెస్ట్ అప్రజాస్వామికమని పుల్లయ్య అరెస్ట్ లో పోలీసు తీరు ఆక్షేపనీయమనీ కాంగ్రెస్ కి గులాం చేసే పోలీస్ అధికారులు గుర్తుంచుకోవాలని అధికారంలోకి వచ్చిన తర్వాత వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని అధైర్య పడవద్దని కంటికి రెప్పలా కార్యకర్తలను కాపాడుకుంటామని భరోసా కల్పించారు.

ప్రతిపక్ష ఎమ్మెల్యే ఉన్న మదిర నియోజకవర్గం చింతకాని మండలంలో కేసిఆర్ ఫైలట్ ప్రాజెక్ట్ కింద 3280 కుటుంబాలకు దళీత బంధు ఇస్తే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ లబ్దిదారుల ఖాతాలో ఉన్న రెండవ ఇన్స్టాల్మెంట్ నగదు ఇవ్వకుండా తాత్సారం చేస్తుందని శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశం పై ప్రశ్నిస్తానని తక్షణమే దళితబంధు లబ్దిదార ులకు పెండింగ్ అమోంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు ప్రొద్దుటూరులో బారాస కార్యకర్తలు హరీష్రావుకు పూలవర్షంతో అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు గంగుల కమలాకర్,పువ్వాడ అజయ్కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర,మాజీ ఎమ్మెల్యేలు కొండబాల కోటేశ్వరరావు, సండ్ర వెంకటవీరయ్య, ఎమ్మెల్సీ తాతా మధు నాయకులు రాకేష్ రెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కమల్ రాజు బొమ్మెర రామ్మూర్తి, పెంచల పుల్లయ్య మంకెన రమేష్ గురజాల హనుమంతరావు బొడ్డు వెంకట రామారావు బండి రామారావు ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయకుమార్ లీగల్ సెల్ నాయకులు బిచ్చాల తిరుమలరావు చింతకాని మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి..

## -ఎస్సై

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి నవంబర్22)మండల పరిధిలోని పేరుపల్లికి చెందిన పీకె కోటయ్య(70)అనే వృద్దుడు ప్రమాదం గాయపడి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు.దీనికి సంబంధించి పోలీసు తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. మఈనెల 15వ తేదిన ఉసిరికాయలపల్లికి చెందిన ఈశ్వర్, సాయి అనే వ్యక్తులు డెకరేషన్ సామానులకు మాధారం గ్రామానికి టూ వీలర్పై తీసుకవెళున్నారు.పేరుపల్లి సమీపంలో కోటయ్య రోడ్డుపై వెళ్తున్న క్రమంలో డెకరేషన్ సామాన్లు కోటయ్యకు తగలటంతో అతని క్రింద పడి తీవ్రగాయాల్కైనాయి.అతనిని అసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తుండగా పరిస్థితి విషమించి శుక్రవారం మృతి చెందాడు. మృతుని కుమారుడు కొండయ్య పిర్యాదు మేరకు సింగరేణి ఎస్సై ఎన్.రాజారాం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆతిథ్యమిచ్చిన నిర్వాహకులను సన్మానిస్తున్న అర్చకులు..

## -ఐదు మండలాల ఆర్చకసంఘం ఆద్వర్యంలో వనసమారాధన

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి (కారేపల్లి నవంబర్22)



సింగరేణి ఐదు మండలాల పురోహిత సంఘం ఆద్వర్యంలో శుక్రవారం వనసమారాధనను నిర్వహించారు. సింగరేణి మండల పరిధిలోని బీక్యాతండా పరిధిలో గల మామిడి తోటలో సింగరేణి గ్రామం,కామేపల్లి, టేకులపల్లి,గార్ల,ఇల్లెందు మండ లాలకు చెందిన అర్చక కుటుంబాలు వనసమారాధనలో పాల్గొన్నారు. ముందుగా స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వనసమారాధన నిర్వాహకులు అజ్మీర బిచ్యానాయక్ దంప తులను అర్చకులు సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్చక సంఘం నాయకులు కొత్త లంక కైలా సశర్మ మాట్లాడుతూ..ప్రతి ఏడాది కార్తిక మాసంలో అర్చక సంఘం ఆధ్వర్యంలో వన సమారాధనకు వెళ్లడం ఆనవాయితీగా వస్తుందన్నారు.అర్చకుల కుటుంబీకులు ఆటపాటలతో మామిడి తోటలో సరదాగా గడిపారు.ఈ కార్యక్రమంలో గోదావరి ఈశ్వరిశాస్త్రీ, కొండపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 24న మధిరలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహణ

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## -జయ జయహే ప్రజా పాలన పేరుతో అలేఖ్య కళా బృందంచే ప్రత్యేక కార్యక్రమం

## -మధిర మండలం దెందుకూరు గ్రామంలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్లో ఏర్పాట్లు

## -ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మధిర ప్రాంతంలో నవంబర్ 24న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు .ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నవంబర్ 24న రాష్ట్రం నుంచి జయ జయహే ప్రజా పాలన అనే కళా బృందం అలేఖ్య సారథ్యంలో మధిర ప్రాంతానికి విచ్చేసి వివిధ కళా రూపాలలో ప్రభుత్వ కార్యక్రమాలు, గత సంవత్సర కాలంలో సాధించిన విజయా లను తెలుపుతూ కళా ప్రదర్శనలు చేయడం జరుగుతుందని అన్నారు.( పభుత్వ ఆదేశాల మేరకు నవంబర్ 24న మధిర మండలం దెందుకూరు గ్రామంలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు సాయంత్రం 6.00 గంటల నుండి ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు, ఈ కార్య( కమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతిని ధులు హాజరవుతారని, ప్రజలు పెద్ద ఎత్తున.

ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి సలహాదారుల , కో ఆప్షన్ మెంబర్ల నియామకం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
స్తంభాద్రి జర్నలిస్ట్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్,ఖమ్మం నందు రెండు కోబిఆప్షన్ పదవులకు ఇద్దరు జర్నలిస్టు సోదరులను ఎంపిక చేయడం జరిగినది.



1. శ్రీ కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నవ తెలంగాణ దినపత్రిక బ్యూరో
2. శ్రీ గట్టికొప్పుల ప్రశాంత్ రెడ్డి , బ్యూరో వెలుగు దినపత్రిక

సొసైటీ పటిష్టంగా పనిచేయుటకు, , మంత్రులు, అధికారుల సమన్వయం కొరకు సొసైటీకి మూడు యూనియన్ నుంచి ముగ్గురుని గౌరవ సలహాదారులను నియమించాలని గతంలోనే తీర్మానించడం జరిగింది. ఆ నేపథ్యంలోనే మూడు నుంచి ముగ్గురుని నియమించడం జరిగింది

1. శ్రీ వనం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు, టీయుడబ్ల్యూజే (ఐజేయూ)
2. శ్రీ ఆకుతోట ఆదినారాయణ, జిల్లా అధ్యక్షులు టీయుడబ్ల్యూజే (టీజేఎఫ్)
3. శ్రీ పల్లా కొండలరావు, జిల్లా అధ్యక్షులు, ఫెడరేషన్.


సొసైటీ కార్యకలాపాలు మరింత వేగంగా కొనసాగేందుకు మూడు యూనియన్ల నుంచి సలహాలు సూచనలు అవసరమైనందున గౌరవ సలహాదారులుగా
వీరిని నియమించడం జరిగిందని సొసైటీ అధ్యక్ష ,కార్యదర్శులు కనకం సైదులు ,బెల్లం శ్రీనివాస్ శుక్రవారం ఓ ప్రకటనలోతెలిపారు.

# జిల్లాలో 75.15 శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి.....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వివరాలు సేకరించిన ఎన్యుమరేటర్**
**-సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం జిల్లాలో నవంబర్ 21 నాటికి 75.15 శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం సర్వే ఎన్యుమరే టర్లు ఖమ్మం కలెక్టర్ క్యాంపు కార్యాలయానికి చేరుకుని, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కుటుంబ సర్వే నిర్వహించారు. సర్వే సిబ్బందికి కలెక్టర్ పూర్తిగా సహకరిస్తూ వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో హౌస్ లిస్టింగ్ చేసిన మొత్తం 5 లక్షల 67 వేల 338 ఇండ్లను సర్వే కోసం గుర్తించామని, నవంబర్ 21 నాటికి 4129 ఎన్యుమరేటర్ బ్లాక్ పరిధిలో మొత్తం 4 లక్షల 26 వేల 333 ఇండ్ల సర్వే పూర్తయిందని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఖమ్మంలో 54.96 శాతం, పాలేరులో 80.93 శాతం, మధిరలో 80.66 శాతం, వైరా లో 88.54 శాతం, సత్తుపల్లిలో 88.54 శాతం, జిల్లా వ్యాప్తంగా 75.15 శాతం సర్వే పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పెండింగ్ సర్వే ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల నుంచి సేకరించిన సమాచారం పకడ్బందీగా భద్రపర్చాలని, డేటా ఎక్కడా లీక్ కాకుండా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణ మార్పు నేపథ్యంలో పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**
**-జలగంనగర్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీని (బాలురు) తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**











**ఖమ్మం (సూర్య బ్యూరో):**
వాతావరణ పరిస్థితిలో వస్తున్న మార్పు నేపథ్యంలో హాస్టల్ లలో చదివే పిల్లల ఆరోగ్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జలగం నగర్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీని (బాలురు) తనిఖీ చేశారు. విద్యాలయ ఆవరణ, లోపల పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యాలయంలో తరగతుల నిర్వహణ, పాఠ్య పుస్తకాలు అందించారా, విద్యార్థులకు అందిస్తున్న భోజనం, త్రాగునీరు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులకు అందిస్తున్న ఆహారం రుచిగా, శుభ్రంగా ఉంటుందా, కోడి గుడ్డు, పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా వంటి వివరాలను కలెక్టర్ పరిశీలి ంచారు. అనంతరం విద్యాలయంలోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగ ణం, వంట చేసే ప్రాంతం, డార్మెం టరీ తనిఖీ చేశారు. స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ, రెసిడెన్షియల్ పాఠశాల, హాస్టల్ పరిసరాలు, ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు తాజా సరుకులు, కూరగాయలతో భోజనం అందించాలని, నిల్వ చేసిన భోజనం పదార్థాలు విద్యార్థులకు ఇవ్వవద్దని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వాతావరణంలో వస్తున్న మార్పు లను గమనిస్తూ పిల్లల ఆరోగ్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జలుబు, దగ్గు, జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే అవసరమైన చికిత్స అందజేయాలని, జింకల తండా వద్ద నూతన ంగా నిర్మించే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ లో శాశ్వత సౌకర్యాలు కల్పిస్తున్నామని, ప్రస్తుతం అత్యవసర వసతులు కల్పించేందుకు ప్రతిపాదనలు ఇవ్వాలని, పిల్లలకు వాటర్ హీటర్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జూనియర్ లెక్చరర్లు జావేద్ పాషా, ఇందిర, మహేష్, సిబ్బంది హసన్, పర్వేజ్ పాష, తదితరులు వున్నారు.

# గ్రామ పంచాయతీ విధులు పక్కాగా జరిగేలా చూడాలి.....

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**
**-నిబంధనల ప్రకారం నూతన భవన నిర్మాణాల అనుమతులు జారీ**
**-పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి**
**-100 శాతం లక్ష్యాల మేరకు పన్ను వసూలు పూర్తి చేయాలి**
**-గ్రామ పంచాయతీల పని తీరుపై సమీక్షించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్**






**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం జిల్లాలో గ్రామ పంచాయతీల విధులు పక్కాగా జరిగేలా చూడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గ్రామ పంచాయతీల పనితీరుపై అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామ పంచాయతిల పరిధిలో నూతన భవన నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు నిబంధనల ప్రకారం జారీ చేయాలని, లే ఔట్ అనుమతుల జారీ వివరాలు పక్కగా నమోదు చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీలలో నిర్దేశిత లక్ష్యం మేరకు 100 శాతం పన్ను వసూలు పూర్తి చేయాలని అన్నారు.

గ్రామాలలో వ్యాపారస్థుల ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ జరిగేలా చూడాలని, గ్రామ పంచాయతీలలో ఉండే సెల్ టవర్ల నుంచి ఫీజు సకాలంలో వసూలు చేయాలని, నూతన సెల్ టవర్ ఏర్పాటు ప్రతిపాదనలు సకాలంలో డిస్పోస్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామ పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక చర్య తీసుకోవాలని, మల్టీ పర్పస్ వర్కర్లకు వేతనాలు, సీసీ చార్జీలు, ట్రాక్టర్ లోన్ రీ పేమెంట్ అమౌంటు సకాలంలో చెల్లించాలని అన్నారు. ఉపాధి హామీ క్రింద మంజూరు చేసిన అభివృద్ధి పనులను గ్రామసభల ద్వారా ఆమోదింపజేసుకొని వెంటనే గ్రౌండ్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశలత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఎంపిడిఓలు, ఎం.పి.ఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలలో...

**-ప్రపంచ యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ కార్యక్రమం**





**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
ప్రపంచ యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స అవేర్ నెస్ వీక్ 2024 లో భాగంగా శుక్రవారం ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా.రాజేశ్వర్ రావు, మైక్రోబయా లజీ విభాగం హెచ్ ఓ డి ఆధ్వర్యంలో పోస్టర్లు, సెమినార్లు , రోల్ ప్లే, స్కిట్ ప్రోగ్రామ్, రంగోలి నిర్వహించారు. అంతేగాక ర్యాలీ కూడా కొనసాగింది. యాంటి బయోటెక్స్ ఎక్కువగా వాడొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ కిరణ్ సర్, మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ సరిత, సృజన, మైక్రోబయాలజీ విభాగం డాక్టర్ రమాదేవి, డాక్టర్ సమతా రాణి, డాక్టర్ ప్రీతి, ద్వితీయ ఎంబీబీఎస్ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# డిసెంబర్ నాటికి బ్యాంబో క్లస్టర్ ఉత్పత్తులు ప్రారంభం - కలెక్టర్ జితేష్ వి

**– ఉపాధి హామీ ద్వారా నాణ్యమైన బ్యాంబో నర్సరీ ప్రారంభం**
**– త్వరలోనే టూరిజం హబ్ గా మారునున్న కనకగిరిగుట్టలు**
**– జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–**

ఈ సంవత్సరం డిసెంబర్ చివరి నాటికి బెండలపాడు బ్యాంబో క్లస్టర్ కంపెనీ (ఎదురు) ఉత్పత్తులను ప్రారంభం చేసుకోబోతున్నామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బెండలపాడు గ్రామంలో గ్రామంలో ఏర్పాటు చేసిన బ్యాంబో క్లస్టర్ కంపెనీని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ముందుగా కంపెనీ ప్రాంగణంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఏర్పాటు చేసిన బ్యాంబో (ఎదురు బొంగుల) ప్లాంటేషన్ నర్సరీని ఆయన ప్రారంభించారు. అనంతరం క్లస్టర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. కంపెనీకి కావాల్సిన ఎదురు, వాటి తయారు విధానం, అమ్మకాలకు సంబంధించిన విషయాలపై కంపెనీ నిర్వాహకులు, అధికారులతో చర్చించారు. అనంతరం కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ... మారుమూల అటవీ ప్రాంతంలో ఆదివాసి గిరిజనులు ఏర్పాటు చేసిన బ్యాంబో క్లస్టర్ కంపెనీ ఎందరికో ఉపాధి కల్పిస్తుందన్నారు. త్వరలోనే బ్యాంబో (ఎదురు)తో తయారు చేసిన ఉత్పత్తులను రాష్ట్రవ్యాప్తంగా ప్రాచుర్యం పొందేల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఎదురుతో గృహపకారాలే కాకుండా టూరిజంకు కావలసిన నాచురల్ గృహాలను, ఎలాంటి కాంక్రీట్ లేకుండా కేవలం ఎదురుతో ప్రహరీ గోడలు, మత్స్యకారుల కోసం పడవలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఫర్నిచర్, ఇలా



అనేక ఉత్పత్తులను ఈ కంపెనీ ద్వారా చేపట్టబోతున్నామన్నారు. గిరిజనులు కూడా ఉత్పత్తుల తయారీ కోసం ఇటీవలే కేరళ, పుదుచ్చేరి, వంటి ప్రదేశాలలో సందర్శించి ఉత్పత్తుల తయారీ విధానం క్షుణ్ణంగా తెలుసుకుని రావడం జరిగిందన్నారు. అలాగే ఇక్కడే ఉన్న కనకగిరి గుట్టలో మంచి పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్నాయన్నారు. ఈ కనకగిరి గుట్టల్లో అద్భుతమైన జలపాతాలు, కాకతీయులనాటి కట్టడాలు, విలువైన ఆయుర్వేది వృక్షాలు, పెద్ద పెద్ద చెరువులు, ఈ కనకగిరి గుట్టలో కొలువై ఉన్నాయన్నారు. త్వరలోనే టూరిజం పర్యాటకుల కోసం క్లస్టర్ కంపెనీ ద్వారా కావాల్సిన వసతులను ఏర్పాటు చేయడంతో పాటు, కుటుంబంతో పాటు నైట్ హాల్టింగ్ చేసే విధంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయబోతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రకృతి ప్రేమికుడు ఫారెస్ట్ రేంజ్ అధికారి చలమల శ్రీనివాసరావు రెండో వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ జేడీఎం హరికృష్ణ, ప్రకృతి ఎన్విరాన్మెంట్ సీఈఓ జయశ్రీ, తహసిల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, ఏవో వినయ్, కంపెనీ







చైర్మన్ వీసం నాగభూషణం వైస్ చైర్మన్ మల్లం కృష్ణయ్య, జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, దారం గోవిందరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీ ప్రసవించే సమయంలో తల్లి బిడ్డ క్షేమంగా ఉండాలి

**–ప్రసవిస్తూ తల్లి, ప్రసవించిన తరువాత ఏ బిడ్డ మరణించకూడదు, –జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి**





**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

జిల్లాలో జరిగిన మాతృ మరణాల పై రివ్యూ సమావేశం ఖమ్మం కలెక్టరేట్ లోని ఐడిఓసి సమావేశ మందిరంలో శుక్రవారం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మాతృ మరణాలు జరగటానికి కారణాలను విశ్లేషంచారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ ప్రసవిస్తూ ఏ తల్లి మరణించకూడదు, ప్రసవించిన తరువాత ఏ బిడ్డ మరణించకూడదు అనే నినాదాన్ని మనం గుర్తు పెట్టుకోవాలన్నారు. అదే ఉద్దేశ్యంతో వారికి సేవలందించాలని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు ప్రతి క్షణం ముఖ్యమైనది దానికి తగ్గట్లు వైద్యులు, సిబ్బంది సిద్ధంగా ఉండి వారికి అందించాల్సిన చికిత్సలు వెంటనే అందించి మాతృ మరణాలు జరుగకుండా చూడాలని చెప్పారు. ఏ టైమ్ లో అయినా వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని క్షణం లేటు అయితే ప్రమాదం జరుగుతుంది, కావున నిర్లక్ష్యం లేకుండ నిబద్ధతతో సేవలందించి కాపాడాలన్నారు. మాతృ మరణాలకు కారణాలు తిరిగి పునరావృతం కాకుండా సేవలందించాలని చెప్పారు. మొత్తం (6)మరణాలు జరగగా వాటిలో సుబ్లెడ్, మామిళ్ళగూడెం, వైరా, కల్లూరు, ముస్తఫానగర్ మరియు ఎం వి పాలెం పీహెచ్సీ ఫరిధిలో గల కేసులను రివ్యూ జరిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు, డి సి ఎచ్ ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్, వివో (ఎం సి హెచ్) డాక్టర్ సైదులు, వివో సిహెచ్ఐ డాక్టర్ చందునాయక్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్, ఎచ్ ఓ డి (గ్యానాకాలజీ )డాక్టర్ యామిని, ఫాగ్ సి డాక్టర్ రెహానా బేగం, డెమో సాంబశివరెడ్డి, డి ఎస్ ఓ దుర్గ పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:–**

ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) పి.శ్రీజ ఆకస్మికముగా మండల కేంద్రంలో పర్యటించి కొన్ని ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేశారు.ఆమె ముందుగా మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని చేరుకొని రిజిస్టర్లను తనిఖీ చేశారు.మందుల దుకా ణంలో ఉన్న రికార్డులను, స్టోర్ కు వచ్చిన మందుల వివరలను అడిగి తెలుసుకున్నారు.రికార్డులలో వివరాలు సక్రమంగా లేకపోయేసరికి ఆమె వైద్యునిపై కొంత అసహనం వ్యక్తం చేశారు.వైద్యశాలకు వస్తున్న రోగుల సంఖ్య, చేస్తున్న డెలివరీలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులు విధులకు వస్తున్న సమయపాలన,చేస్తున్న వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలలోని గదులను, పరిసర ప్రాంతాలను ఆమె కలియ తిరిగారు.అనంతరం హెూమియోపతి వైద్యశాలను సందర్శించి రోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అక్కడ నుంచి ప్రాథమిక సహకార సంఘం తల్లాడ ఆధ్వంర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చేరుకొని కొనుగోలు జరుగుతున్న విధానాన్ని రైతులను అడిగితెలుసుకున్నారు .జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేరుకొని రిజిస్టర్లను తనిఖీ చేసి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని ఆరగించారు. మధ్యాహ్నం భోజనంలో పాటిస్తున్న మెను వివరాలను అడిగి తెలుసుకున్నారు.భోజనం అనంతరం పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడి సెంటర్-2 చేరుకొని సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్న విధానాన్ని టీచర్ ని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**–షాపుల ముందు వాహనాలు నిరపరాదు**
**–సిటీ పోలీస్ ఆక్ట్ ప్రకారం షాప్ యజమానులకు జరిమానా**
**–మధిర టౌన్ ఎస్ఐ సంధ్య**



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

మధిర పట్టణంలో ప్రధాన రహదారులన్నీ పార్కింగ్ అడ్డాలుగా మారాయి. ఎవరి పట్టింపు లేక వాహనాదారులు రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. అసలే ఇరుకు రోడ్లు.. ఆపై ద్విచక్రం వాహనాల పార్కింగ్‌తో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ట్రాఫిక్‌కు కూడా తరచూ అంతరాయం కలుగుతుంది.అనేకసార్లు ప్రమాదాలు చోటుచేసుకున్న సంఘటనలు ఉన్నాయి. ఇలాంటి సంఘటనలు జరగకుండా మధిర టౌన్ ఎస్ఐ ఎన్ సంధ్య పట్టణంలో ప్రధాన కూడళ్లలో ఆయా షాపుల ముందు నిలిపి ఉన్న వాహనాలకు షాప్ యజమానులకు సిటీ పోలీస్ ఆక్ట్ ప్రకారం ఫైన్ కట్టవలసి ఉంటుందని షాప్ యజమానులను హెచ్చరించారు.

# అక్రమంగా ఫీజులు వసూళ్లు చేస్తున్న పులిపాటి విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి

### బి. వీరభద్రం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి




**లక్ష్మీదేవిపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )-** లక్ష్మీదేవిపల్లిలోని పులిపాటి నర్సింగ్ కళాశాలలో వసూళ్లు చేస్తున్న అక్రమ ఫీజులను ఆపాలని, ఇంటర్న్ షిప్ పేరుతో పేద విద్యార్థుల నుండి వసూళ్లు చేసిన 24 వేల రూపాయలు తిరిగి ఇవ్వాలని కోరుతూ కళాశాల ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరభద్రం మాట్లాడుతూ పులిపాటి నర్సింగ్ కళాశాలలో ఇంటర్న్ షిప్, కండోనేషన్ ఫీజు పేరుతో అక్రమంగా ఒక్కో పేద విద్యార్థి తల్లిదండ్రుల నుండి 24 వేల రూపాయలు ఫీజులు వసూళ్లు చేస్తున్నారని అన్నారు. పరీక్ష ఫీజులు ఇంటర్మీడియట్ బోర్డు, పారామెడికల్ బోర్డు నిర్ణయించిన ఫీజులకు అదనంగా వసూళ్లు చేస్తున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇంటర్మీడియట్, పారామెడికల్ బోర్డుల కళాశాలలు ఒకే కళాశాలలో నిర్వహిస్తున్నారని అన్నారు. కళాశాలలో అర్హులైన సిబ్బంది లేరనీ, ల్యాబ్, ఫైర్ సేఫ్టీ లేవనీ అన్నారు. కేవలం ఫీజుల కొరకే కళాశాలను నిర్వహిస్తున్నారని అన్నారు.తక్షణమే కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, కఠిన చర్యలు తీసుకోవాలని, పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. తల్లిదండ్రులెవరూ ఇంటర్న్ షిప్ ఫీజులు,అదనపు పరీక్ష ఫీజులు చెల్లించొద్దని సూచించారు. వసూళ్లు చేసిన అక్రమ ఫీజులు విద్యార్థులకు తిరిగి ఇచ్చేవరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మందా నాగకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రామ్ చరణ్, జిల్లా నాయకులు పి.పవన్, ఎండీ నాహీద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగా వ్యతిరేక నల్లచట్టాల రద్దు కై చలో కలెక్టరేట్

### ఎస్ కె ఎం కేంద్ర కార్మిక సంఘాల 26న కలెక్టరేట్ ఎదుట ధర్నా



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-** ఎస్ కె ఎం కేంద్ర సంఘాల నాయకుల సమావేశం శుక్రవారం స్థానిక యల్లంకి గార్డెన్ లో జరిగింది.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గతంలో రైతాంగానికి వ్యతిరేకంగా తెచ్చిన నల్ల చట్టాలను,కార్మికుల హక్కులను హరించే 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేసారు.రైతు,కార్మికుల డిమాండ్ ల సాధనకై ఈ నెల 26న కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని అఖిలపక్ష రైతు,కార్మిక,వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలోని పాలకుల కార్పోరేట్ అనుకూలంగా ఉన్న ఆర్థిక విధానాల వల్ల దేశ రైతులు,కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు.రైతులు పండిస్తున్న అన్ని పంటలకు స్వామినాథన్ కమిషన్ సిపార్సులు మేరకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని,రుణమాఫీ చట్టం చేయాలని అనేక సంవత్సరాలుగా రైతులు పోరాడుతున్నా మోడీ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం 2024,25 సంవత్సరానికి 5 .35 శాతం పెంచి వరి క్వింటాకు 2300 మద్దతు ధరలను నిర్ణయించిందని,రైతుల డిమాండ్ ప్రకారం పంటల పెట్టుబడి ఖర్చుకు అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధరలను పెంచడం లేదన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ప్రతికీ రుణమాఫీ చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులందరికీ రుణమాఫీ చేయలేదని,రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేయాలని చేయాలని డిమాండ్ చేసారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు,కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ నవంబర్ 26 న దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని ఎస్ కే యం,కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయన్నారు.దేశ వ్యాప్త ఆందోళనలో రైతులు,కార్మికులు,వ్యవసాయ కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో భాగస్వామ్యం కావాలని అఖిలపక్షం నాయకులు కోరారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు గుండె పిన్ని వెంకటేశ్వర్లు,అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బానోత్ ధర్మ,సిఐటియు జిల్లా నాయకులు యాసా నరేష్,అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా నాయకులు వల్లోజి రమేష్,టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎదులాపురం గోపాలరావు,తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి గడిదేశి కనకరత్నం,ఏఐటీయూసీ మండల కార్యదర్శి షేక్ చాంద్ పాషా,నాయకులు ఎల్లంకి మధు,గార్లపాటి వెంకటి,వల్లమల సామెల్,కల్తి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి చేయూత

### ఆర్థిక సహాయం అందించిన సమాజ సేవకులు డాక్టర్ గోళ్ల భూపతి రావు

### జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ విద్యావంతులు లాకావత్ వెంకటేశ్వర్లు (ఎల్ వి)



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)-** అనారోగ్యంతో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా దీపక్ అనే బాలుడు కుటుంబాన్ని సమాజ సేవకులు డాక్టర్, గోళ్ల భూపతిరావు, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ లాకా వత్ వెంకటేశ్వర్లు శుక్రవారం దీపక్ ను పరామర్శించి దీపకు తల్లిదండ్రులకు కొంత ఆర్థిక సహాయం అందజేశారు.. వివరాల్లోకి వెళ్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలానికి చెందిన మడక%శీ% దీపక్ నిరుపేద కుటుంబానికి చెందిన బాలుడు, గత రెండు నెలలుగా అనారోగ్య%శీ% చేత బాధపడుతున్నాడు.. కనీసం ఒక పూట అన్నం తినడానికి కూడ తన దగ్గర ఆర్థిక స్తోమత కూడ లేని ఈ నిరుపేద కుటుంబానికి చెందిన ఆ బాలుడు దీనస్థితిని చూసి చలించిన సమాజ సేవకులు గొల్ల భూపతి రావు జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ లాకావత్ వెంకటేశ్వర్లు దీపక్ మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు..అనంతరం,వారు మాట్లాడారు.. ప్రార్థించే పేద వు ల క న్నా, సహాయం చే చే చేతులే మిన్న అన్న మదర్ తెరిసా మాటలని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలని సూచించారు..ఆపదలో ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం లో ఉన్న సంతృప్తి మరి దేనిలో ఉండదని కనుక బాధలో కష్టాల్లో ఉన్నవారికి తోచిన సహాయ%శీ% చేసిన దానిలో ఉన్న సంతృప్తిమరి దీనిలో ఉండదని అన్నారు.. భవిష్యత్తులో సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి సంసిద్ధంగా ఉన్నామని కష్టాల్లో ఉన్న నిరుపేదలకు వికలాంగులు, అనాథలు ,వృద్ధులకు సమాజ సేవలో భాగంగా సహాయ సహకారాలు అందించడానికి ముందుంటామని వారు హామీ ఇచ్చారు.. కనుక దీపక్ కుటుంబానికి మానవతవాదులు స్వచ్ఛంద సంస్థలు సమాజ సేవకులు ముందుకు వచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరినారు.

# కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలి

### 26 న చలో కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి

### సంయుక్త కిసాన్ మోర్చ జిల్లా నాయకులు



**ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్)** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలని కోరుతూ నవంబర్ 26న చలో కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకులు రేసు ఎల్లయ్య బట్టు సురేష్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రేసు ఎల్లయ్య బట్టు సురేష్ లు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గతంలో రైతంగానికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్ల చట్టాలను, కార్మిక హక్కులను హరించే విధంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని వారన్నారు. కేంద్రపాలకుల కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొని నష్టపోతున్నారని ఆరోపించారు.రైతులు పండిస్తున్న అన్ని పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫారసు మేరకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50% అదనంగా జోడించి అమలు చేయాలని వారు అన్నారు. ఇదే కాకుండా రుణమాఫీ చట్టం చేయాలని అనేక సంవత్సరాలుగా రైతులు పోరాడుతున్నప్పటికీ మోడీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తుందని వారు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం 2024 -2025 సంవత్సరానికి 5. 35% పెంచి వారికి క్వింటాకు 2300 మద్దతు ధరలను నిర్ణయించిందని దీనిపై రైతులు ఆవేదన చెందుతున్నారని పంటల పెట్టుబడులు ఖర్చుకు అదనంగా 50% కలిపి మద్దతు ధరలను పెంచడం లేదని వారు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికి వచ్చే ముందు రైతులందరికీ రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చినాక రైతులందరికీ రుణమాఫీ చేయలేదని రైతులందరికీ రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేసారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఈనెల నవంబర్ 26న దేశవ్యాప్తంగా నమ నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని నవంబర్ 26నఈ నల్ల చట్టాలకు రద్దు చేయటం కోసం చలో కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని అఖిలపక్ష రైతు కార్మిక వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చారు రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బత్తిని సత్యం జిల్లా నాయకులు, పరమ ఇమ్మనియేలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి, కుంట సహాదేవ్ ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి, రేసు సురేందర్ మండల నాయకులు, బుద్ది సుభద్ర, పూనెం లక్ష్మణ్, కండె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఐదు పంచాయితీల పంచాయితీ తేలేది ఎన్నడు..?

### ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటీ అయినా తెగని పంచాయితీ

### బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షునిగా కొండ చరణ్ నియామకం

### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**భద్రాచలం,** : భద్రాచలం అభివృద్ధికి ఐదు పంచాయతీల సమస్య పరిష్కారం కాకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతుందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు.జన కళ్యాణ్ దివాస్ కార్యక్రమంలో భాగంగా గురువారం సుభాష్ నగర్ కాలనీ లో పర్యటించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వెళ్లిన ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణలోని భద్రాచలంలో కలపాలని భద్రాచలం ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటీ అయినా విలీన పంచాయితీల సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని విమర్శించారు.పట్టణంలో సేకరించిన చెత్తను డంపు చేసేందుకు డంపింగ్ యార్డ్ లేకపోవడంతో కరకట్ట దగ్గర గోదావరి ఒడ్డున చెత్తను డంపు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.తెలంగాణ ప్రాంతం కోసం ఎట్టపాకలో ఏర్పాటుచేసిన జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల ఆంధ్ర ప్రదేశ్ పరిధిలోకి వెళ్లడంతో ఈ ప్రాంత వాసులకు పాలిటెక్నిక్ చదువు దూరమైందన్నారు.ఈ ఐదు మండలాల సమస్య పరిష్కారం అయితే తప్ప భద్రాచలం అభివృద్ధి సాధ్యమయ్యేలా లే ద ని , భ ద్రా ద్రి దేవాలయానికి చెందిన 900 ఎకరాల భూములు ఆంధ్రలో కలవడంతో అభివృద్ధి కుంటుపడిందన్నారు.భద్రాచలంలో విస్తీర్ణం లేకపోవడంతో ఇండ్లలోని చెత్తను కూడా బయట వేసుకోలేని సమస్య ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.గోదావరి వరదలు వచ్చినప్పుడు మాత్రమే ప్రభుత్వాలకు భద్రాచలం గుర్తుకు వస్తుందని వరదల సమయంలో హామీలు ఇచ్చి మర్చిపోవడం పరిపాటిగా మారిందని విమర్శించారు.వరద ముంపు నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,కరకట్ట ఎత్తును పెంచాలని,దక్షిణ అయోధ్యగా పేరు గాంచిన భద్రాచలం ఆలయానికి 11 ఏళ్ళుగా కమిటీ నియమించక పోవడంతో అభివృద్ధి కుంటుపడిందని వెంటనే ప్రభుత్వం స్పందించి ఆలయ కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షునిగా కొండ చరణ్‌లిను నియమించడం జరిగింది.ఈకార్యక్రమంలో లిజిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్,జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు,స్టాలిన్, వినోద్,కొప్పుల నారాయణ, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# చలమల శ్రీనివాసరావు కి ఘనంగా నివాళులు అర్పించిన ఫారెస్ట్ అధికారులు







**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** ప్రకృతి ప్రేమికుడు ఫారెస్ట్ రేంజ్ అధికారి చలమల శ్రీనివాసరావు రెండో వర్ధంతి సందర్భంగా ఫారెస్ట్ శాఖ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. రెండు సంవత్సరాల క్రితం విధి నిర్వహణలో ఉన్న చలమల శ్రీనివాసరావును కొంతమంది వలస ఆదివాసీలు విచక్షణ రహితంగా దాడి చేయడంతో ఆయన మృతి చెందారు. ఆయన మృతి చెంది రెండు సంవత్సరాలు కావడంతో శుక్రవారం పోకులగూడె బీటు బెండలపాడు ఎర్రబోడులోని ఆయన స్మారకు స్థూపం వద్ద ఫారెస్ట్ రేంజ్ అధికారి సిహెచ్ ఎల్లయ్య ఆధ్వర్యంలో రెండో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా చలమల శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు చేసిన పనులను స్మరించుకొన్నారు. ఆయన సేవలు రాబోయే తరానికి గుర్తుండేలా మనమందరం పాటుపడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్, బీట్, ఆఫీసర్లు, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థుల ఉత్తమ విద్యాభ్యాసనకు ఐటీడీఏ కృషి





## న్యాక్ బృందానికి ఆహ్వానం పలికిన ఐటీడీఏ పీవో

**పాల్వంచ ^రురల్,సూర్య (మేజర్ న్యూస్ )–** తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినిలకు సకల సౌకర్యాలతో విద్యాబోధన గావించి వారికి పై చదువులు చదవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ న్యాక్ బృందానికి తెలిపారు. శుక్రవారం పాలవంచలోని గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో పర్యటనకు వచ్చిన న్యాక్ బృందానికి ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. కళాశాలలో డిగ్రీ చదువుతున్న విద్యార్థినిలకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలకు సంబంధించిన అంశాలను ఆయన వారికి వివరించారు. గురుకులం డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు చక్కటి మెనూతోపాటు నిష్ణాతులైన ఫ్యాకల్టీలతో విద్యాబోధన మరియు ల్యాబరేటరీ సౌకర్యం కంప్యూటర్ శిక్షణ సమయానుకూలంగా ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు విశాలమైన ఆటస్థలం, సైన్స్ ల్యాబ్ విద్యార్థినిల ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కళాశాలలో చదివిన విద్యార్థినీ విద్యార్థులు జేఈఈ నెట్ ఎంసెట్ కోచింగ్ కొరకు ప్రత్యేక తరగతులు తీసుకుంటున్నామని అలాగే ర్యాంక్ వచ్చినవారు వివిధ రాష్ట్రాలలో ఇంజనీరింగ్ డాక్టర్లుగా చదువుతున్న విద్యార్థినిలకు ఐటీడీఏ ద్వారా ఆర్థిక సహాయము అందిస్తున్నామని అన్నారు. ప్రతి నెల విద్యార్థినిల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి విద్యార్థినిల స్టడీ పట్ల వారి యొక్క మేధాశక్తి పట్ల ఉన్న పరిజ్ఞానాన్ని తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థినిలకు ,వారి ఆరోగ్యం విషయంలో కూడా ఎటువంటి సమస్యలు వచ్చిన 24 గంటలు పని చేసేలా ఏఎన్ఎంలను పర్యవేక్షణ కొరకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని ఆయన అన్నారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఈ కళాశాలలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన అన్ని వసతులు కల్పించి మంచి విద్యాబోధన గావిస్తున్నామని ఆటవిడుపుగా విద్యార్థినీలను విహారయాత్రలకు తీసుకొని వెళ్లడం కూడా జరుగుతుందని ఆయన వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్సిఓ గురుకులం నాగార్జున రావు, కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ , న్యాక్ బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా కబ్జాకు గురై మాయమవుతున్న చెరువులు

## చెరువులు,కుంటలను మండల అధికారులు పర్యవేక్షించాలి

## మాల మహానాడు మండల అధ్యక్షులు విరస్వామి

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** మండల వ్యాప్తంగా ఉన్న చెరువులు,కుంటలు కబ్జాకు గురై మాయమవుతున్నాయని మాల మహానాడు మండల అధ్యక్షులు బడుగు వీరస్వామి అన్నారు. ఈ సందర్భంగా విరస్వామి మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని చెరువులు,కుంటలు కబ్జాకు గురవుతున్నాయని వాటిని పరిరక్షించాల్సిన మండల రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని,ప్రతి సంవత్సరం చెరువులు ఆక్రమణకు గురై నీరు నిలిచే విస్తరణను కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.చెరువుల పై ఆధారపడి రైతులు పంటలు సాగు చేసుకుంటున్నారని,చెరువులు కుంటలు కబ్జాకు గురవడంతో ప్రస్తుతం రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కోనవలసి వస్తుందన్నారు.అధికారులు స్పందించి చెరువులకు సర్వే నిర్వహించి హద్దులు నిర్మించాలని,తద్వారా రైతులకు మేలు జరగడమే కాకుండా,భూగర్భ జలాలు అంతరించిపోకుండా కాపాడె అవకాశం ఉంటుందన్నారు.రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు స్పందించి మండల వ్యాప్తంగా ఉన్న చెరువులు,కుంటలను పరిరక్షించాలని విరస్వామి కోరారు.



# వార్డులలోముమ్మరంగా టిడిపి సభ్యత్వం నమోదు : ముద్రగడ వంశీ



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** తెలుగుదేశం పార్టీ బలోపేతంలో భాగంగా 2024 ం– 26 సంవత్సరానికి గాను ఇల్లందు పట్టణంలోని పలు వార్డులలో తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అడహాక్ కమిటీ సభ్యులు ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో టీఎస్ఎన్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చందవత్ రమేష్ బాబు, పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మాటేలా రత్నాకర్ మార్గ నిర్దేశకత్వం లోసభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా సాగింది. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ ముందుగా గతంలో ఉన్నా సభ్యత్వా లను రెన్యూవల్ చేస్తు,పార్టీలో నూతనంగా అన్ని వయసులో స్త్రీలు పురుషుల దగ్గరికి వెళ్లి టిడిపి సభ్యులుగా సభ్యత్యాలను నమోదు చేయించుకోవడానికి వచ్చినామని తెలిపిన వెంటనే ఎలాంటి ఆక్షేపన లేకుండా టిడిపిలో జాయిన్ అవుతున్నారని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ సభ్యులు, కార్యకర్తలు అభిమానులు అందరు సభ్యత్వం తీసుకోవాలి అని ఆయన కోరారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం కావడం కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని, రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ బలమైన శక్తిగా ఎదుగుతుంది అని మళ్ళీ పార్టీ పూర్వ వైభవం దిశగా దూసుకోపోతుంది అని అన్నారు.తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్నా వారికి 5లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వర్తిస్తుందని తెలిపారు. రేపటి నుండి ప్రతి గ్రామంలో సభ్యత్వం కార్యక్రమం జరుగుతుందని దేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు క్రియాశీలక సభ్యులు అందరూ సభ్యత్వం నమోదు చేసుకోవాలి అని కోరారు.

# అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేసి పూజలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి పైడి దంపతులు...





**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )** గత నెల రోజులుగా భక్తిశ్రద్ధలతో అయ్యప్ప దీక్షను పాటిస్తూ నిత్యం అయ్యప్ప నామస్మరణంతో మారు మ్రోగుతున్న స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం దీక్షలో ఉన్న స్వాములకు మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు నాగమణి దంపతులు మరియు కుమారుడు పైడి సాయికుమార్ ల ఆధ్వర్యంలోస్వాములకు బిక్ష ను ఏర్పాటు చేసి స్వామి వారి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు అనంతరం స్వామి వారి విగ్రహాలను తలపై మోస్తూ అయ్యప్ప స్వామి నామస్మరణంతో ఆలయంలో ప్రదక్షిణాలు చేస్తూ భక్తులకు కనువిందు చేశారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## కొత్త బొగ్గు గనులకు విస్తరణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వినతి పత్రం అందజేసిన ఐ ఎఫ్ టి యు నాయకులు



మణుగూరు సూర్య (మేజర్ న్యూస్)– మణుగూరు మనుగడకై సింగరేణి ఆధ్వర్యంలో కొత్త బొగ్గు గనుల ఏర్పాటు ఉన్నగనులకు విస్తరణ అనుమతులు సాధించాలని కోరుతూ పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో ఐఎఫ్‌టియు నాయకులు రాజధాని హైదరాబాదులో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, ఎంపీ బలరాం నాయక్ వినతి పత్రం అందజేశారు ఐఎఫ్ టీ యు అనుబంధ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎండి నాసర్ పాషా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో ప్రస్తుతం బొగ్గు ఉత్పత్తి ప్రక్రియ కొనసాగుతున్న ఓసి గనులు మూత పడనున్నాయని. కొత్త గనులు ప్రారంభం కాకపోతే మణుగూరు ఏరియా మనుగడ ప్రశ్నార్థకం అయ్యే అవకాశం ఉందని ,తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మణుగూరులో కొత్త గనుల ఏర్పాటుకు సత్వర చర్యలు చేపట్టాలి, ఉన్న గనులకు విస్తరణ అనుమతులు సాధించాలని. అన్ని గనులు సింగరేణి ఆధ్వర్యంలోనే నడిపించాలని ప్రజా ప్రతినిధులను కోరినట్లు ఆయన తెలిపారు.దీంతోపాటు మణుగూరుకు వరద ముంపు నివారిస్తూ శాశ్వత పరిష్కారం చూపాలని, ఇటీవల భారీ వర్షాలకు వరద ముంపునకు గురై సర్వం కోల్పోయిన నిరాశ్రయులకు ఇందిరమ్మ పక్కా ఇల్లు నిర్మించాలని కోరారు. అలాగే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని,సింగరేణి భూ నిర్వాసితులకు, ప్రభావిత గ్రామాల యువతకు, సింగరేణి డిపెండెంట్ లకు, స్థానికులకు సింగరేణి ఓబి కంపెనీలలో, సెక్యూరిటీ మరియు ఇతర సివిల్ కాంటాక్ట్ పనులలో ఉపాధి అవకాశాలు కల్పించాలని,మణుగూరులో ట్రాఫిక్ నివారణకు ఆటోనగర్ ఏర్పాటు చేయాలని పదవీ విరమణ చేసిన సింగరేణి కార్మికులు మణుగూరులో ఐదు సెంట్ల భూమిలో గృహ నిర్మాణం చేపడితే ఇబ్బందులు లేకుండా చూడాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిపూడి కోటేశ్వరరావు, ఎస్ డి హుమాయూన్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, గంగుల ప్రభాకర్ ను కలిసిన దిండి గల రాజేందర్





ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– ఖమ్మం జిల్లా పర్యటనకు శుక్రవారం వచ్చిన టిఆర్ఎస్ మాజీ మంత్రివర్యులు సిద్ధిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు మాజీ మంత్రివర్యులు , కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ లను ను ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ జిల్లా అధ్యక్షులు దిండిగాల రాజేందర్ శుక్రవారం ఉదయం మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ నివాస గృహములో మర్యాదపూర్వకముగా కలిశారు.ఈ సందర్భంగా ఉభయ మంత్రివర్యులకు దిండిగల శాలువాలు కప్పి పూల బొకేలు ఇచ్చి స్వాగతం పలికారు. జిల్లాలో నిర్వహిస్తున్న పార్టీ కార్యక్రమాలు , జిల్లాలో పలు వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై విపులముగా ఆరా తీశారు. రాబోయే రోజులలో పార్టీ నిర్వహించే కార్యక్రమాలలో క్రీయాశీలకుముగా పని చేసి ప్రతిపక్ష పార్టీగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించిన్నట్లు దిండిగల రాజేందర్ తెలిపారు.

## చర్చనీయమైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో మడత దిగిన ఫోటో



### 2025 జనవరి నెలలో వెంకట్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరవచ్చు....??

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– గురువారం సాయంత్రం హైదరాబాద్ నగరం, అంబర్ పెట్ లో ఒక గృహప్రవేశానికి వెళ్లిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో కలిసి ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ దిగిన ఫోటో పట్టణంలో చర్చనీయంగా మారింది. అసలు విషయానికి వస్తే నగర బిజెపి అంబర్పేట్ డివిజన్ సెక్రెటరీగా పనిచేస్తున్న మడత వెంకట్ గౌడ్ మేనల్లుడు కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు. ఈ మేరకు ఆయన అంబర్పేట్ లో నూతన గృహాన్ని నిర్మించుకోగా ప్రారంభోత్సవానికి కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా అక్కడికి వెళ్లారు. అదే సమయంలో మడత వెంకట్ గౌడ్ కూడా గృహప్రవేశానికి వెళ్లడంతో పాత పరిచయాల మూలంగా కిషన్ రెడ్డి వెంకట్ గౌడ్ ను ఆప్యాయంగా పలకరించి కాసేపు ప్రస్తుత రాజకీయాలని గురించి మాట్లాడుకున్నట్లు తెలిసింది. అయితే అదే సమయంలో ఎవరో ఈ చిత్రాన్ని ఫోన్ లో బంధించి ఇల్లందు మొబైల్స్ కు పోస్ట్ చేయడంతో వైరల్ అయి హాట్ టాపిక్ గా మారింది. ఈ విషయమై వెంకట్ గౌడ్ ను అడగగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తనకు గత 30 ఏళ్లుగా తెలుసునని, మేనల్లుడి గృహప్రవేశానికి అంబర్పేట్ వెళ్లగా మంత్రి ఆప్యాయంగా పలకరించి అలింగనం చేసుకున్నట్లు



చెప్పారు. అనంతరం కాసేపు ఆయనతో పిచ్చాపాటిగా మాట్లాడినట్టు తెలిపారు. అయితే ఇదిలా ఉండగా గత మున్సిపల్ ఎన్నికల తర్వాత నాలుగేళ్ల పాటు స్తబ్దంగా ఉన్న వెంకట్ గౌడ్ ఒకానొక సందర్భంలో బిజెపిలో చేరుతాడన్న వార్తలు కూడా వినిపించాయి. ఈ మేరకు గౌడ్ కార్యకర్తల అభీష్టం మేరకే ఏ పార్టీలోనైనా చేరుతానని ప్రకటన కూడా ఆనాడు చేశారు. అనంతరం సార్వత్ర ఎన్నికలకు ముందు కార్యకర్తలతో టిఆర్ఎస్ లో చేరి ఆ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ విషయం అందరికీ తెలుసు. ఈ నేపథ్యంలో గురువారం నాడు కిషన్ రెడ్డితో కలిసి మడత ఫోటోలో కనిపించడంతో పట్టణ ప్రజలు కొంతమేరకు అయోమయానికి గురయ్యారు. అయితే పట్టణ అభివృద్ధి కోసం మళ్లీ పార్టీ మారతాడన్న గుసగుసలు కూడా ఈమధ్య వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థలైన ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ లో 30 ఏళ్ల అనుభవం ఉన్న వెంకట్ గౌడ్ ను కాంగ్రెస్ పార్టీలోకి మళ్ళీ ఆహ్వానించడానికి సన్నాహాలు జరుగుతున్నాయని, అది కూడా జనవరి 2025 లో కాంగ్రెస్ లో చేరవచ్చునని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

## ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం ఖచ్చితంగా పనిచేయాలి

### కార్పొరేట్ విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వం

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)– ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఖచ్చితంగా అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ అన్నారు. బూర్గంపాడు మండలం సారపాకలోని పార్టీ కార్యాలయంలో సిపిఎం 9వ మండల మహాసభ జరిగింది. తొలుత పార్టీ కార్యాలయం నుంచి ఐటిసి ఈస్ట్ గేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణ ప్రధాన కూడల్లో ఉన్న సిపిఎం పార్టీ జెండాను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి ఆవిష్కరించారు. అదేవిధంగా సిపిఎం అమరవీరులకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ మహా సభకు సిపిఎం 9వ మహాసభకు సిపిఎం నాయకులు రామనాథం, సరోజినీలు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాం గ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిం దని ఆయన అన్నారు. ప్రధానంగా ఆరు గ్యారం టీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందని ఆయన ఆరోపించారు.ఈ ఆరు గ్యా రంటీలను తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభు త్వం కచ్చితంగా అమలు చేయాలని ఆయన డిమాం డ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలం బిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై భవిష్యత్తులో సిపిఎం చేపట్టబోయే ఆందో




ళన, ఉద్యమ కార్యక్రమాలలో ప్రజలు,సిపిఎం శ్రేణు లు భాగస్వామ్యం కావాలని ఆయన పేర్కొ న్నారు.కేంద్రంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో వైఫల్యం చెందిందని ఆయన అన్నారు. కార్పొ రేటు విధానాలకు మోడీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, పేద ప్రజలను బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఆయన ఆరోపించారు. ప్రజా వ్యతి రేక విధానాలను అవలంబిస్తున్న ఈ పాలక ప్రభుత్వాలపై సిపిఎం చేపట్టబోయే అనేక ఉద్యమాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు అజయ్ కుమార్, బయ్యా రాము, రాయల వెపాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల వన సమారాధన కు ఆర్యవైశ్యులు భారీగా తరలిరండి

### ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు పసుమర్తి శేషగిరిరావు



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 24వ తేదీ ఆదివారం నిర్వహించబోయే మండల ఆర్యవైశ్య వన సమారాధన కార్యక్రమంకు మండలంలో ఉన్న ఆర్యవైశ్యులు భారీ సంఖ్యలో తరలిరావాలని మండల అధ్యక్షుడు పసుమర్తి శేషగిరిరావు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆర్యవైశ్యుల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్తీక మాసాన్ని పునస్కరించుకొని ఈనెల 24వ తేదీన ఆదివారం మండల పరిధిలోని సీతాయిగూడెం గ్రామ శివారులోని కుక్కడపు సీతయ్య మామిడి తోటలో మండల ఆర్యవైశ్యుల వన సమారాధన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ సమారాధన కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారులకు ఆటల పోటీలు, నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆర్యవైశ్యులందరికీ సామూహిక వనభోజనం కార్యక్రమం ఉంటుందన్నారు కావున మండలంలో ఉన్న ఆర్యవైశ్యులు అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# మోడీప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలు రద్దుచేయాలి







### రైతు కార్మిక సంఘాల డిమాండ్

### నవంబర్ 26న జరుగుతున్న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గతంలో రైతాంగానికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్ల చట్టాలను, కార్మికుల హక్కులను హరించే విధంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 26న జరుగుతున్న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని శుక్రవారం ఇల్లందు సిపిఐ కార్యాలయంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో అఖిలపక్ష రైతు కార్మిక వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బంధం నాగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, దేవరకొండ శంకర్, ఎస్ఏ నబి, తుపాకుల నాగేశ్వరరావు, మోకాళ్ళ రమేష్, వారు మాట్లాడుతూ కేంద్ర పాలకుల కార్పోరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు రైతులు కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కోని నష్టపోతున్నారని ఆరోపించారు.రైతులు పండిస్తున్న అన్ని పంటలకు స్వామినాథన్ కమిషన్ సిపార్సులు మేరకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని, రుణమాఫీ చట్టం చేయాలని అనేక సంవత్సరాలుగా రైతులు పోరాడుతున్నా మోడీ ప్రభుత్వం నిమ్మక నేరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం 2024ు 2025 సంవత్సరానికి 5 .35 శాతం పెంచి వరి క్వింటాకు 2,300 మద్దతు ధరలను నిర్ణయించిందని, రైతుల డిమాండ్ ప్రకారం పంటల పెట్టుబడి ఖర్చు అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధరలను పెంచడం లేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికి వచ్చేముందు రైతులందరికీ రుణమాఫీ చేస్తానని చెప్పి అధికారం వచ్చిన తర్వాత రైతులందరికీ రుణమాఫీ చేయలేదని, రైతులందరికీ పూర్తిగా రుణమాఫీ చేయాలని, సీతారామ ప్రాజెక్ట్ పాత డిజైన్ ప్రకారం నిర్వహించి ఇల్లెందు నియోజకవర్గాన్ని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీసీఐ కేంద్రాలను మండలానికి ఒకటి ఏర్పాటు చేయాలన్నారు. గత ప్రభుత్వం పోడు సాగుదారు లందరికీ పట్టాలు ఇవ్వలేదని. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక , ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ నవంబర్ 26 న దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని ఎస్ కే యం , కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని, దేశ వ్యాప్త ఆందోళనలో రైతులు కార్మికులు వ్యవసాయ కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో భాగస్వామ్యం కావాలని కోరారు . ఈసమావేశంలో, ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న, ఆలేటి కిరణ్, కార్మిక సంఘాల నాయకులు, షేక్ యాకుబ్ షావలి,కే సారంగపాణి, కొండపల్లి శ్రీనివాస్, టియుసిఐ, ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, తాళ్లూరి కృష్ణ, రావుల ఉపేందర్, శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయంతం చేయండి

### మండల రైతు సంఘాల నాయకులు పిలుపు



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల 26వ తేదీన తలపెట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని మండలంలో ఉన్న వివిధ రైతు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ... ఎస్కేఎం పిలుపులో భాగంగా ఈనెల 23వ తేదీన కొత్తగూడెం పట్టణంలో బైక్ ర్యాలీ, అలాగే 26వ తేదీన జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధరతో పాటు ప్రతి మండల కేంద్రంలో సీసీఐ కేంద్రం ఏర్పాటు చేసి పత్తి కొనుగోలు చేయాలన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా భేషరతుగా కొనుగోలు చేయాలని, కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు ఎస్కే ఉమర్, పెద్దిని వేణు, వరికూటి వెంకట్రావు, పోట్రు భద్రం, కృష్ణ, హమాలి, రైతు కార్మిక, సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సుజాతనగర్‌లో ప్రజాపాలన ప్రచార రథం ప్రారంభం



**సుజాతనగర్ ,సూర్య (మేజర్ న్యూస్ )–** రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశాల మేరకు ప్రజాపాలన విజయోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం విజయవంతంగా ప్రవేశపెట్టి అమలుపరుస్తున్న ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించేందుకు రెండు ప్రచార రథాలను అందుబాటులోకి తెచ్చారు. శుక్రవారం వాటిని ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, సుజాతనగర్ మండల పరిధిలో తహసిల్దార్ శిరీష ప్రారంభించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక మండలి కళాజాత బృందాలు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ఆట పాటలతో ప్రదర్శనలు ఇస్తూ ప్రజలకు వివరిస్తున్నారు.

# ఈనెల 24న మున్నూరు కాపు వనభోజనాలకు తరలిరండి - దిండిగల రాజేందర్,పింగళి నరేష్

### ఎమ్మెల్యే దానం నాగేందర్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాష్ట్ర అధ్యక్షులు దేవయ్య ప్రముఖుల హాజరు



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల 24 ఆదివారం ఇల్లందు లలితాపురం శివారు పింగళి వారి మామిడి తోటలో జరగబోయే మున్నూరు కాపు కార్తిక మాసపు వన సమారాధన వనభోజనాలకు తరలిరావాలని ఇల్లందు నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు దిండిగల రాజేందర్, నియోజకవర్గ అధ్యక్షులు పింగళి నరేష్ మున్నూరు కాపు కుల బాంధవులను కోరారు. లతాపురం శివారు పింగళి వారి మామిడి తోటలో శుక్రవారం మున్నూరు కాపు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇల్లందు నియోజకవర్గ మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు పింగళి నరేష్, గౌరవ అధ్యక్షులు దిండిగల రాజేందర్ లు మాట్లాడుతూ కాపు నాడు కార్తీక మాసపు వన సమారాధన వనభోజనాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాపు నాడు అపెక్స్ కమిటీ చైర్మన్ విప్ ఆది శ్రీనివాస్, రాష్ట్ర మున్నూరు కాపు గౌరవ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, పటేల్, రాష్ట్ర కార్యదర్శి ఆకుల గాంధీ, రాష్ట్ర నాయకులు వల్లాల ప్రసాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే గంగుల ప్రభాకర్, రాష్ట్ర హెల్త్ మాజీ డైరెక్టర్ గడల శ్రీనివాస్ లు రానున్నారని వారు తెలిపారు.ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే కాపు కార్తీక మాసపు వన సమారాధన వనభోజనాల కార్యక్రమంలో స్త్రీలకు గోపూజ, కార్తీక దీపారాధనోత్సవం, అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.ఇల్లందు,టేకులపల్లి, కామేపల్లి నుండి అత్యధిక సంఖ్యలో తరలిరావాలని రాష్ట్ర ముఖ్య నాయకులు శాసనసభ్యులు హాజరయ్యే ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని మున్నూరు కాపు కుల బాంధవులకు విజ్ఞప్తి చేశారు. మున్నూరు కాపు పట్టణ మాజీ అధ్యక్షులు పాలెపు ఆనంద్ న్యాయవాది కలవల సుధాకర్, సిటీ న్యూస్ రీడర్ పగడాల చందు, సోషల్ మీడియా (ఆర్కే)రామకృష్ణ,ఆవుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ సబ్ జైలు భద్రాచలంను సందర్శించిన న్యాయమూర్తి జి.భానుమతి



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్ )–** స్పెషల్ సబ్ జైలు భద్రాచలంను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి శు ( క ఎా ం ం సందర్శించారు. ఈ స ం ద ర్భ ం గ న్యాయమూర్తి విచారణ ఖైదీల సమస్యలను , వారికి కల్పిస్తున్న మౌలిక వసతులు, ఆహారం, ఆరోగ్యం తదితర అంశాలను గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. మహిళా ఖైదీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముద్దాయిలు శిక్ష అనంతరం జైలు నుండి బయటికి వెళ్లిన తర్వాత సత్ప్రవర్తన కలిగి ఉండి ఇతర నేరాలకు పాల్పడకుండా ఉండాలని అన్నారు. ఖైదీలు ఏదైనా కేసులలో బెయిల్ కోసం దరఖాస్తును ఇచ్చేటప్పుడు వారి ఆర్థిక పరిస్థితులను , కేసు తీవ్రతను బట్టి ఉచిత న్యాయ న్యాయ సహాయంను అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, స్పెషల్ సబ్ జైల్ సూపర్డెంట్ ఉపేందర్, న్యాయవాది మెందు రాజమల్లు, భద్రాచలం జైలు విస్టింగ్ లాయర్స్ బాసం శారద, జైలు క్లినిక్ మెంబర్స్ అడ్వకేట్స్ బండారు రమేష్, సంధ్య పాల్గొన్నారు.

# ద్విభాష బోధన పద్ధతులపై అభిప్రాయ సేకరణ

### విద్యార్థులను పరీక్షించిన డైట్ లెక్చరర్ జివి ముత్తయ్య

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** మండల కేంద్రంలోని పెండ్యాల భాగ్యమ్మ మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో ద్విభాష బోధన పద్ధతిపై డైట్ లెక్చరర్ జీవి ముత్తయ్య అభిప్రాయ సేకరణ నిర్వహించారు.ప్రస్తుతం పాఠశాలల్లో గణితం ఎన్విరాన్మెంటల్ స్టడీస్ ఇంగ్లీష్ లో కొనసాగుతుందని, ద్వి భాష పద్ధతిలో ఇంగ్లీష్,తెలుగు పేజీలతో పిల్లలకు అర్థమయ్యే విధంగా ఉన్నయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.భవిష్యత్తులో ద్విభాష ఉపయోగం ఎలా ఉంది,ఈ విధానాన్ని కొనసాగించాలా,వద్దా అని ఉపాధ్యాయులతో చర్చించారు.అభిప్రాయ సేకరణ కోరకు జీవి ముత్తయ్య సందర్శించి పరీక్షించారు.ఈ కార్యక్రమంలో జూలూరుపాడు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి నేతాజీ,జి సీతారాములు,జే మహేష్,జి విజయలక్ష్మి,బి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మాల సింహ గర్జనను జయప్రదం చేయండి



**కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )–** డిసెంబర్ 1 వ తారీఖున హైద్రాబాద్ పెరెడ్ గ్రౌండ్స్ లో జరిగే మాలల సింహగర్జన సభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి భారీగా మాలలు తరలి రావాలని మాల మహానాడు రాష్ట్ర సెక్రెటరీ జనరల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ ఎస్ . మధుసూదన్ రావు (చిన్ని )పిలుపునిచ్చారు. ఎస్సి , ఎస్టీ ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం లో పట్టణ అధ్యక్షుడు శనగ ప్రభాకర్ అధ్యక్షత వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మధుసూదన్ రావు (చిన్ని )తో పాటు మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి , ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో. కన్వీనర్ కూరపాటి రవీందర్, రాష్ట్ర అధికార ప్రతినిధి మేతిని లక్ష్మి, , జిల్లా అధ్యక్షులు ఎస్సి వర్గీకరణ పోరాట సమితి కోశాధికారి సబ్బారాపు నాగేందర్ (బుస్సి ), జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎస్సి వర్గీకరణ పోరాట సమితి కో. కన్వీనర్ నక్కా సృజన,జిల్లా అధ్యక్షులు మరియు ఎస్సి. వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో. కన్వీనర్ మేరుగు అనసూర్య,జిల్లా ఉపాధ్యక్షులు శనగ పుల్లయ్య, జిల్లా మహిళా కార్యదర్శి దారా లక్ష్మి లు అతిధులుగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు ఎస్సి వర్గీకరణ అంశాన్ని సుప్రీం కోర్ట్, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పునః పరిశీలించాలని, వర్గీకరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు ఈ పోరాటం ఆగదని హెచ్చరించారు. డిసెంబర్ 1 వ తారీఖున హైదరాబాద్ లో జరుగు మాలల సింహగర్జన సభకు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మాలలు హాజరావుతున్నారని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ప్రతి ఇంటి నుండి భారీగా మాలలు తరలి రావాలని, యువకులు, విద్యార్థులు, మాల ఉప కులాలు, రైతులు, మేధావులు అందరూ వేల సంఖ్యలో తరలి రావాలని, సింహ గర్జనను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సింహగర్జన సభ కరపత్రాలను నాయకులు కార్యకర్తలతో కలసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ . కృష్ణ, దేవస్వామి, తమ్మారావు, శ్రీనివాస్, సురేష్, నరేష్, కుమార్, రాజయ్య, లాలయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం సిఈఆర్ క్లబ్ నందు ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరం



**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )–** సింగరేణి సేవాసమితి అన్ని ఏరియాలలో ఉన్న సింగరేణి ఉద్యోగుల, వారి కుటుంభ సభ్యులతో పాటు పరిసర ప్రాంతవాసుల ఆరోగ్య సౌకర్యార్థం ఆయుర్వేద వైద్య శిభిరాలను నిర్వహిస్తుంది. "మాత రిసర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద" హైదారాబాద్ వారి సౌజన్యం తో కార్పొరేట్ ఏరియాలో ఉచిత ఆయుర్వేద శిభిరాన్ని 23 వ తేదీ శనివారము మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు కొత్తగూడెం సిఈఆర్ క్లబ్ నందు నిర్వహించబడునని జిఎం (పర్సనల్) వెల్ఫేర్ , ఆర్సి కె.శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు.హైదరాబాద్ కు చెందిన డా. విశ్వనాథ మహర్షి( ఫోన్ నెం: 9849574706) చే ఈ ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంప్ నిర్వహించబడునని, డాక్టర్ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి తగిన ఆయుర్వేద మందులను ఎటువంటి లాభాపేక్ష లేకుండా తగు మూల్యంతో ఇవ్వటం జరుగుతుందన్నారు . డెంగ్యూ, వైరల్ ఫీవర్, బిపి, మధుమేహం, చర్మ వ్యాధులు, క్యాన్సర్, ఎయిడ్స్, దీర్ఘకాలిక వ్యాధులన్నింటి నుండి ఎలా కాపాడుకోవాలో , పాటించవలసిన పద్ధతులు, సూచనలు, సలహాలు ఇవ్వనున్నారని తెలిపారు .కావున కొత్తగూడెం , పరిసర ప్రాంత ప్రజలు, కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఈ ఉచిత ఆయుర్వేద శిబిరం లో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించు కొనవలసినది జిఎం కె.శ్రీనివాస రావు కోరారు.

# కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి – జిల్లా ఎస్పీ రోహిత్ రాజు






**అశ్వారావుపేట ,సూర్య (మేజర్ న్యూస్ )–** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ ను సందర్శిం చారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి అక్కడ పోలీస్ సిబ్బంది క్వార్టర్స్ కోసం కేటాయించిన స్థలాన్ని కూడా పరిశీలించారు.పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని,ఏమైనా సందేహాలు తలెత్తితే ఉన్నతాధికారుల సలహాలతో న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ వాటిని పరిష్కరించే విధంగా పనిచే యాలని సూచించారు.రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న పోలీస్ స్టేషన్ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాలని, గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టాలని సూచించారు. కోడిపందాలు, జూదం అలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బందిని వర్టికల్స్ వారీగా వారి పని సామర్థ్యాన్ని గురించి తెలుసుకున్నారు.ఎవరికి కేటాయించిన విధులను వారిని సక్రమంగా నిర్వర్తించాలని తెలిపారు.విధుల పరంగా ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట సిఐ కరుణాకర్, ఎస్పై ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్సైలు యాయాతి రాజు, శివరామకృష్ణ, దమ్మపేట ఎస్సై సై కిషోర్ రెడ్డి , సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ ఆక్యూపంక్చర్ దినోత్సవాన్ని జయప్రదం చేయండి



**కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )–** ఆక్యుపంచర్ తెరపిని, కేంద్ర ప్రభుత్వం ఇటీవల గుర్తించిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రపంచ ఆకుపంచర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆక్యుపంచర్ తెరపిస్ట్, తెలంగాణ ఆకుపంచర్ ఆక్యుప్రెషర్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ (టి ఏ ఏ పి ఏ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ హెచ్ఆర్. జి. సుగుణారావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈనెల 24 ఆదివారం హైదరాబాదులోని విశ్వేశ్వరయ్య భవన్లో రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ, గౌరవ అతిథులుగా కే లక్ష్మణ్(ఎంపీ రాజ్యసభ), గణేష్ (ఎమ్మెల్యే కంటోన్మెంట్), డాక్టర్ జయప్రకాష్ నారాయణ లోక్సత్తా పార్టీ ఫౌండర్, వకులాభరణం కృష్ణమోహన్ బీసీ కమిషన్ చైర్మన్, ఫిరోజ్ ఖాన్ కాంగ్రెస్ నాయకులు, కప్పర ప్రసాద్ బిజెపి నాయకులు, బైక్ రైడర్ హారిక మోహన్: ఆత్మీయ అతిథులుగా ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన ఆకుపంచర్ వైద్యులు డాక్టర్స్ పి.బి లోహియా, రమణ కపూర్, తాప రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నేలపట్ల సుధీర్, పిఎస్ సాగర్, కోశాధికారి జి.సుభాష్, ప్రముఖ ఆక్యుపంచర్ తెరపిస్టులు రాష్ట్ర నాయకులు త్రివిక్రమ్, సుధాకర్, అనిల్ కుమార్, రవీందర్ సంఘాల, సత్యం, సుధాకర్, అరుంధతి, అనిరుద్ధ లు పాల్గొంటారని తెలిపారు. ఖమ్మం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆక్యూ పంచర్ ఆకు ప్రెషర్ ప్రాక్టీషనర్స్ అధిక సంఖ్యలోపాల్గొని సదస్సును విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఆశా వర్కర్లకు పని భారాన్ని తగ్గించాలి

**ప్రభుత్వం ఇస్తానన్న 18 వేల రూపాయలు ఇవ్వాలి**

**తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు )**




**కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )–** ఆశా ముఖ్యకార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు పూనం ఝాన్సీ అధ్యక్షతన జరిగిన సభలో ఆశాల రాష్ట్ర ఉపాధ్యక్షులు అప్పారావు సీఐటీయూ జిల్లా కోశాధికారి జి. పద్మ మాట్లాడుతూ ప్రభుత్వం ఆశాలకు 18వేలా జీతం ఇస్తానని చెప్పి హామీ ఇచ్చారని 11నెలలు కావస్తున్నా అమలు చేయక పోగా మరింత పనిబారాన్ని మోపారని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఉదయం 7 గంటల నుండి గ్రామాలలో పెవర్ సర్వేలు 10:00 నుండి పిహెచ్ డ్యూటీలు డెలివరీ పేషెంట్లు డెలివరీ అయ్యేదాకా తెల్లవార్లు రెండు రోజులైనా మూడు రోజులైనా పేషంట్లతోటే ఉండ వలసి వస్తుందని కనీసం రెస్టు రూములు కూడా హాస్పటల్లో ఈ ప్రభుత్వం కల్పించట్లేదని అన్నారు. 20 సంవత్సరాలుగా ప్రజ ల ఆరోగ్య రక్షణ కోసం నిరంతరం ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచే స్తున్న ఆశల శ్రమను ప్రభుత్వం గుర్తించట్లేదని పారితోషకం లేని అనేక పనులు చేయించడం సర్వేలు చేయించడం పని భారం మోపడం సరికాదని అన్నారు. ప్రతి పనికి పారితోషకం ఇవ్వాలని అన్నారు. .జాబ్ చార్టులో ఉన్న పనులు మాత్రమే చేస్తాం జాబ్ చార్ట్ లో లేని పనులు చేయించవద్దని అన్నారు. ఆశాలకు గుర్తింపు కార్డులు ఇవ్వలని ప్రభుత్వం ఆశా లకు ఇస్తానన్నా 18000 వేలు ఇవ్వాలని పిఎఫ్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత, ఆదివారం పండగ పూట సెలవులు ఇవ్వాలని కనీస వేతనం 26.వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం,లో ఆశ వర్కర్స్ జిల్లా కార్యదర్శి దుబ్బ ధనలక్ష్మి జయ రుక్మిణి భాగ్య కిరణ్మయి ఈశ్వరి రమణ శారద ఉష తారా దేవి సునీత తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

**బైక్ పై వ్యక్తి మృతి,మహిళకు తీవ్ర గాయాలు పరిస్థితి విషమం**



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–** సుజాతనగర్ మండలం నాయకులగూడెం వద్ద శుక్రవారం సాయంత్రం ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో మాచినేని పేట తండా గ్రామానికి చెందిన లకావత్ నాగేశ్వరరావు ప్రమాద ఘటన స్థలంలోనే మృతి చెందాడు.అతని భార్య లకావత్ నిర్మల తల,శరీర భాగాలపై తీవ్రగాయాల కావడంతో 108 అంబులెన్స్ ద్వారా కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జూలూరుపాడు మండలంలోని చింతల తండా గ్రామంలో దశదిన కార్యక్రమానికి వెళ్లి సుజాతనగర్ నుంచి మాచినపేటకు చేరుకునే సమయంలో ప్రమాదం సంభవించిందని కుటుంబ సభ్యులు తెలిపారు.తీవ్ర గాయాలైన నిర్మల పరిస్థితి విషమంగా ఉందని బంధువులు తెలిపారు.

# మండలం నుంచి చదువులలో ఉన్నత స్థాయికి గిరిజన బిడ్డలు..

**-తెలంగాణ మాణిక్యాన్ని కోల్పోయాం -కుటుంబానికి అండగా ఉంటాం.. ఎంపీ రేణుకా చౌదరి**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్22)మండలంలోని గంగారాంతండకు చెందిన యువ శాస్త్రవేత్త అశ్విని,మోతిలాల్ కొన్ని నెలల క్రితం వర్షాకాలంలో వరదల్లో కొట్టుకొని పోయి తండ్రి కూతురు చనిపోవడం నా మనసును కలిసి వేసిందని రేణుక చౌదరి అన్నారు.ఈ యువ శాస్త్రవేత్త వరదల్లో మరణించడం భారతదేశం విషాదం అలుముకుందని, సింగరేణి మండలంలో అతి చిన్న వయసులో చదువులలో గిరిజన బిడ్డలు ఉన్నత స్థాయికి ఎదగటం అనందంగా ఉందని రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి అన్నారు. ఇటివల వరదలలో కొట్టుక పోయి మృతి చెందిన సింగరేణి మండలం గంగారంతండాలోని వ్యవసాయ శాస్త్రవేత డాక్టర్ నూనావత్ అశ్విని,నూనావత్ మోతీలాల్ కుటుంబాన్ని శుక్రవారం ఎంపీ రేణుకా చౌదరి సందర్శించారు.కుటుంబ సభ్యులతో మాట్లాడి ఘటన తీరుతెన్నులు తెలుసుకున్నారు.ప్రభుత్వ సాయం గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా రేణుకా చౌదరి మాట్లాడుతూ.. ఉన్నత స్థాయి ఎదిగిన ఆణిముత్యం దూరం కావటం విచారకరమన్నారు.ఎంతో భవిష్యత్తు ఉన్న యువశాస్త్రవేతను కోల్పోవటం అంటే



మంచి మాణిక్యాన్ని కోల్పోవటమేనన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలుకు కృషి చేస్తాని,కుటుంబానికి రావల్సి సాయంను అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, టీపీపీసీ మహిళ కార్యదర్శి గోచికొండ శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్,వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు సురేందర్‌మనియార్, కిసాన్ సెల్ అధ్యక్షులు కడియాల సుధాకర్, మనాయకులు దారావత్ భద్రునాయక్,గడ్డం వెంకటేశ్వర్లు, ఓంప్రకాశ్ బూబ్, కుర్సం సత్యనారాయణ, భూక్యా శ్రీకాంత్,గణేష్,కట్ల రంగారావు, వెంకట్రామయ్య, వాంకుడోత్ సక్రు పాల్గొన్నారు.

# దరిపల్లి(డేర్) కళాశాలకు నేషనల్ క్యాడెడ్ కార్ప్స్ మంజూరు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

దరిపల్లి విద్యాసంస్థలలో భాగమైన దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డేర్ కళాశాల) సత్యనారాయణపురం ఖమ్మం కళాశాలకునేషనల్ క్యాడెడ్ కార్ప్స్ (ఎన్ సి.సి) ఖమ్మం విభాగం వారు మంజూరు చేయటం జరిగిందని దరిపల్లి విద్యాసంస్థల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ ఒక ప్రకటనలో తెలియజేసినారు. దరిపల్లి అనంతరాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ నందు చదువుతున్న పాలిటెక్నిక్ డిప్లమా బీటెక్ విద్యార్థిని విద్యార్థులకు ఎన్సిసి విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు కళాశాల అధినేత దరిపల్లి కిరణ్ డాక్టర్ తెలిపారు.ఎన్.సి.సి సెలక్షన్స్ లో భాగంగా ఎస్సార్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల అటానమస్ ఖమ్మం నందు నేడు ఉదయం 9 గంటలకు సెలక్షన్స్ ఉన్నాయని తెలిపారు.

ఎన్సిసి లో ఎన్రోల్మెంట్ అయ్యి ట్రైనింగ్ క్యాంప్స్, పెరేడ్, గ్రౌండ్ తదితర తర్ఫీదులకు విద్యార్థులు ముందు ఒడాలని కష్టపడి చేసే ప్రతి పని ఇష్టంతో చేస్తే మంచి ఎన్సిసి స్టూడెంట్ గా గుర్తింపు రావటమే కాకుండా ఒక సంవత్సర కాలంలో ట్రైనింగ్ పూర్తి చేసిన వారికి క్లాస్ బి,సి సర్టిఫికెట్లు ఎన్సిసి నుంచి జారీ చేస్తారని తెలిపారు. దరిపల్లి కళాశాలకు ఎన్సిసి అవకాశం రావడం చాలా శుభ పరిణామం అని ఈ అవకాశాన్ని కళాశాల విద్యార్థిని విద్యార్థులు అందరూ సద్వినియోగం




చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శిరీష, కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, ఎన్సిసి కోఆర్డినేటర్ రవి, అకడమిక్ ఇంచార్జ్ ప్రియాంక, ప్లేస్మెంట్ ఆఫీసర్ సతీష్, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఎస్.కె హమీదుల్ల, ఎన్ఎస్ఎస్ యుబిఏ కోఆర్డినేటర్ రమ్యశ్రీ, వివిధ విభాగాల అధిపతులు రవికుమార్, రమేష్, ఎంబీఏ ఫ్యాకల్టీ ప్రవీణ్, పుల్లయ్య, సంజన, నవీన్, కళాశాల టెక్నికల్ స్టాఫ్ విద్యాసాగర్, సోమశేఖర్, మౌనిష, లక్ష్మణ్, త్రివేణి పాల్గొన్నారు.

# యాంటీబయాటిక్ మందుల వాడకంపై నర్సింగ్ విద్యార్థులకు అవగాహన

## - మండల వైద్యులు డా. వేముల స్రవంతి

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**




ఈనెల 18 నుండి 24 వరకు యాంటీ మైక్రోబియల్ అవేర్నెస్ వీక్ సందర్భంగా శుక్రవారం బోనకల్ లోని స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద యాంటీబయాటిక్ మందుల వాడకంపై వైద్యశాఖ ఆధ్వర్యంలో నర్సింగ్ శిక్షణ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వైద్యులు డా. వేముల స్రవంతి మాట్లాడుతూ... ప్రజలకు ఆరోగ్య సమస్యగా మారిన యాంటీబయాటిక్ మందులను కేవలం వైద్యులతో చికిత్స పొందిన తర్వాత వారి సలహా మేరకే వాడాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆహారం తీసుకునే ముందు చేతులు అడ్డం పెట్టుకొని తుమ్మడం, దగ్గడం చేస్తే చేతులను శుభ్రంగా కడుక్కోవడం వలన వ్యాధులను దూరం చేయడంతో పాటు యాంటీబయాటిక్ మందుల అవసరం అంతగా ఉండదన్నారు. వైద్యుల సలహాలు,సూచనలు లేకుండా యాంటీబయాటిక్స్ మందులు వాడరాదన్నారు. ఇట్టి మందులను విచక్షణారహితంగా వాడడం వల్ల సాధారణ రోగ నిరోధక శక్తి దెబ్బతిని తీవ్ర అనారోగ్యంగా మారి ప్రాణాంతకం అవుతుందన్నారు దీనివల్ల శరీరంలో యాంటీబయాటిక్స్ పనిచేయవన్నారు. సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు మరియు వైరల్ ఇన్ఫెక్షన్లకు యాంటీబయాటిక్ మందులను వాడకూడదని సూచించారు. వైద్యుల సలహా మేరకు యాంటీబయాటిక్ మందులు వాడిన అనంతరం తిరిగి రోగ లక్షణాలు కనబడితే మళ్లీ అదే యాంటీబయాటిక్ మందులు వాడకూడదన్నారు. ఒకరు ఉపయోగించి మిగిలిపోయిన యాంటీబయాటిక్ మందులను అదే లక్షణాలతో ఉన్న వ్యక్తికి అదే యాంటీబయాటిక్ మందుల నుంచి వాడమని సూచించరాదాన్నారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి సిహెచ శ్రీనివాసరావు, నర్సింగ్ ఆఫీసర్ఉదయశ్రీ, ల్యాబ్ టెక్నీషియన్లు చంద్రశేఖర్, యాకూబ్, ఫార్మసిస్ట్ రాధాలత, నర్సింగ్ శిక్షణ విద్యార్థులుపిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేత......



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:** కళ్యాణ లక్ష్మి నగదు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ కూరపాటి లక్ష్మణ్ రాజు సూచించారు. శుక్రవారం మండల కేంద్రం చింతకాని రైతు వేదికలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాకుండా కళ్యాణ లక్ష్మి చెక్కులను త్వరితగతిన ఇచ్చేలా పనిచేస్తున్నామన్నారు. డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరవతో దరఖాస్తు చేసుకున్న రెండు నెలల లోపే లబ్ధిదారులకు చెక్కులు అందేలా చూస్తున్నామన్నారు. గతంలో సంవత్సరకాలంలో కూడా లబ్ధిదారులకు చెక్కులు అందలేదని ఆయన పేర్కొన్నారు. తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది సమర్థవంతంగా పనిచేసే త్వరితగతిన చెక్కులు అందిస్తున్నామన్నారు. నాలుగు నెలల్లో 100కు పైగా కళ్యాణ లక్ష్మి చెక్కులు రెండు రకాలుగా అందజేశామన్నారు. లబ్ధిదారులు కళ్యాణ లక్ష్మి నగదును సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది. లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ధాన్యం తనిఖీ కేంద్రాన్ని సందర్శించిన ఆర్డీవో

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



ఆంధ్ర - తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన బోనకల్ లో ఏర్పాటు చేసిన ధాన్యం తనిఖీ కేంద్రాన్ని ఖమ్మం ఆర్డీవో జి నరసింహారావు స్థానిక తహసిల్దార్ పున్నం చందర్ తో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆంధ్ర రాష్ట్రం నుండి తెలంగాణకు ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం రాకుండా చూడాలని అధికారులు ఆదేశించారు. ధాన్యం తనిఖీ చెక్ పోస్టులలో విధులు నిర్వర్తించే అధికారులు సిబ్బంది పకడ్బందీగా వాహనాల తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలనిఆయన కోరారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు కొనుగోలు కేంద్రంలో దాన్యం విక్రయించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా వసతులు ఏర్పాటు చేయాలనిఅధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బోనకల్ పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి, మల్టీపర్పస్ వర్కర్ షేక్ దస్తగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే సక్రమంగా నిర్వహించాలి

## - ఖమ్మం ఆర్డీవో జీ నరసింహారావు



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి అలసత్వం లేకుండా సక్రమంగా నిర్వహించాలని ఖమ్మం ఆర్డీవో జి నరసింహారావు మండల అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని రావినూతల గ్రామంలో ఇంటింటి కుటుంబ సర్వేను అనిశెట్టి పున్నం చందర్ తో కలిసి ఆయన పరిశీలించారు. సర్వే జరుగుతున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ నిర్ధారణ వివరాలు తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. మండల స్థాయి అధికారులు ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పర్యవేక్షించాలన్నారు. సర్వే సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమాదేవి, ఎన్యూమరేటర్లు, రెవెన్యూ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండర్‌లు ఆత్మ గౌరవంతో జీవించేందుకు సంపూర్ణ సహకారం.....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ట్రాన్స్ జెండర్ లు స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసుకోవాలి**
**-ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 2 చోట్ల ట్రాన్స్ జెండర్ లచే స్త్రీ టీ స్టాల్ ఏర్పాటు**
**-ట్రాన్స్ జెండర్ లతో సమావేశమైన జిల్లా కలెక్టర్**









**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ట్రాన్స్ జెండర్ లు ఆత్మగౌరవంతో జీవించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ట్రాన్స్ జెండర్ లతో సమావేశ మయా ్యరు.ట్రాన్స్ జెండర్ లకు ఆధార్ కార్డు జారీ, పేరు మార్పు విధానం, అర్హులైన వారికి రేషన్ కార్డులు, పెన్షన్, నూతన ఎస్.హెచ్.జి. ల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ట్రాన్స్ జెండర్ ల సంక్షేమానికి చర్యలు చేపడతామని అన్నారు. ఆధార్ కార్డులు లేనివారికి ఆధార్ కార్డుల జారీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. పేరు మార్చుకోవాలనుకుంటే చేయాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. రేషన్ కార్డు కోసం ట్రాన్స్ జెండర్ లు దరఖాస్తు చేసుకోవాలని, ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం నూతన రేషన్ కార్డులు మంజూరు సమయంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ట్రాన్స్ జెండర్లకు ప్రత్యేకంగా ప్రభుత్వం నుండి ఎటువంటి పెన్షన్ పథకం లేదని, ఒంటరి మహిళల కోట క్రింద పెన్షన్ మంజూరుకు దరఖాస్తులు సమర్పిస్తే, మంజూరుకు చర్యలు చేపట్టను న్నట్లు ఆయన తెలిపారు.

స్వశక్తి మహిళా సంఘాల తరహాలో ట్రాన్స్ జెం దర్లు సంఘాలుగా ఏర్పాట యితే వ్యాపార యూని ట్ల ఏర్పాటుకు రుణాలు అందిస్తామని అన్నారు. ఖమ్మం నగర పరిధిలో 13 చోట్ల స్త్రీ టీ లను ఏర్పాటు చేయనున్నట్లు, వీటిలో 2 చోట్ల ట్రాన్స్ జెండర్ లకు అవకాశం కల్పిస్తామని, మరో నాలుగు ఇతర వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు సహకారం అందిస్తామని, ట్రాన్స్ జెండర్ లు చర్చించుకుని, ఎటువంటి వ్యాపారం ప్రారంభించాలో ఆలోచించుకోవాలని కలెక్టర్ సూచించారు. ట్రాన్స్ జెండర్లకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కృషి చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు.ఈ సమావేశ ంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిఆర్డీవో ఎస్. సన్యాసయ్య, డిఆర్వో ఎం. రాజేశ్వరి, అధికారులు, పాల్గొన్నారు.

## నవంబర్ 28 లోగా పాల శీతలీకరణ కేంద్రాలకు వాహనాల సరఫరాకు దరఖాస్తులు సమర్పించాలి....

**-విజయా డెయిరీ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పాల పరిధి ఉప సంచాలకులు**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
నవంబర్ 28 లోగా పాల శీతలీకరణ కేంద్రాలకు వాహనాల సరఫరాకు దరఖాస్తులు సమర్పించాలని విజయ డెయిరీ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పాల పరిధి ఉప సంచాలకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రైవేట్ రవాణా కాంట్రాక్టర్లు టాటా ఏస్/మహేంద్ర గూడ్స్ /బజాజ్ ఆటో/ డీసీఎం యజమాన్యుల నుండి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని సత్తుపల్లి కల్లూరు, కామేపల్లి, ఎర్రుపాలెం, కొత్తగూడెం, ఇల్లందు, ఖమ్మం డెయిరీ లోని పాల శీతలీకరణ కేంద్రాలు వివిధ రూట్ లలో పాలు, చల్లబరిచిన పాలు, స్టోర్ వస్తువులు హైదరాబాద్ రవాణా చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఉప సంచాలకులు తెలిపారు.దరఖాస్తు ఫారంలు ఉప సంచాలకుల కార్యాలయం, విజయ డైరీ, రోటరీ నగర్, ఖమ్మంలో లభిస్తాయని, ఇతర వివరాలకు కార్యాలయ పని వేళల్లో ఉప సంచాలకుల కార్యాలయానికి సంప్రదించాలని, ఆసక్తి గల వారు తమ దరఖాస్తులను నవంబర్ 28 సాయంత్రం ఐదు గంటల్లోపు సమర్పించాలని, ఇతర వివరాలకు 9959895460, 9121160585, 9121160552 నంబర్ల యందు సంప్రదించాలని ఉపసంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇంటింటి సర్వేను పరిశీలించిన ఆర్డీవో



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
మండలంలో జరుగుతున్న ఇంటింటి సర్వేను ఆర్డీవో నరసింహారావు శుక్రవారం పరిశీలించారు.మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో ఇన్యూమలేటర్లు చేస్తున్న ఇంటింటి సర్వే ను తాసిల్దార్ మన్నే ఉష శారదతో కలసి పరిశీలించారు.గ్రామాల్లో జరుగుతున్న సర్వే వివరాలను తాసిల్దార్ ను అడిగితెలుసుకున్నారు. సర్వే సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎర్రుపాలెంలోని బోర్డర్ చెక్ పోస్ట్ ను రెవెన్యూ,వ్యవసాయ శాఖ,పోలీస్ సిబ్బందితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులకు సరిహద్దులో ఉన్న ఆంధ్ర ప్రాంతం నుండి వరి ధాన్యాన్ని సీసీఐ కేంద్రానికి రాకుండా చర్యలు చేపట్టాలన్నారు.అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో సమగ్ర సర్వే సూపర్వైజర్లతో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు.సూపర్వైజర్ల కు పలుఅంశాలపై అవగాహన కల్పించారు. మండలంలో సమగ్ర కుటుంబ సర్వే 85 శాతం పూర్తయిందని అన్నారు. సర్వేను విజయవంతంగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మన్నే ఉషా శారద,ఆర్ఐ లు రవికుమార్,రాజశేఖర్, ఎంపీ ఓ శ్రీలక్ష్మి,ఏపిఎం వెంకటేశ్వర్లు,ఏఈఓ బాలకృష్ణ,సూపర్వైజర్లు సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యశాలకు వైద్యుడు ఎప్పుడో..?

**-ఆరు నెలలుగా ఇబ్బందులు పడుతున్న రోగులు**






**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
మండల కేంద్రమైన బోనకల్ లోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వున్న ఆయుర్వేద వైద్యశాలలో గత ఆరు నెలలుగా రెగ్యులర్ వైద్యుడు లేకపోవడంతో నిరుపయోగంగా దర్శనమిస్తోంది. అంతకుమ ందు డా. టి రాంప్రసాద్ ఆయుర్వేద వైద్యాధికారిగా ఇక్కడ విధులు నిర్వర్తించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన కొణిజర్లకు వెళ్లారు. ఖమ్మం ఆయుర్వేద హాస్పిటల్ లో వైద్యుడిగా పనిచేస్తున్న డా.సుధాకర్ ను బోనకల్ ఆయుర్వేద హాస్పిటల్ కు ఇన్చార్జిగా నియమిస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. వైద్యశాలలో పని చేస్తున్న ఫార్మాసిస్ట్ ఇరవై రోజులు సెలవుపై వెళ్లినట్టు ఎంఎన్ఓ సయ్యద్ అలీమియా పేర్కొన్నారు. గత ఆరు నెలల నుండి ఇంచార్జ్ వైద్యుడు రాక రెగ్యులర్ వైద్యుడు లేక ఆయుర్వేద మందుల కోసం రోగులు నానా అవస్థలు పడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయుర్వేద వైద్యశాల నిరుపయోగంగా ఉండటంతో ప్రజలు ఆయుర్వేద వైద్యశాలకు రావడం మానేశారని, ప్రస్తుతం వైద్యశాలలో మందులు కూడా లేనట్లు తెలిసింది. కనీసం మందులైన తీసుకు వెళ్లేందుకు హాస్పిటల్ కి వచ్చిన రోగులు మందులు లేవని తెలియడంతో వెళ్లిపోయారు. ఇప్పటికైనా ఆయుర్వేద శాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించి బోనకల్ మండల ఆయుర్వేద వైద్యశాలలో రెగ్యులర్ వైద్యుడుని నియమించి మందుల కొరత లేకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## అయ్యప్ప పడిపూజలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**కొత్తగూడెం టౌన్, సూర్య ( మేజర్ న్యూస్ ) -**



కొత్తగూడెం మున్సిపల్ పరిధి రైటర్ బస్తి లోని శ్రీ ధర్మ శాస్త్ర ఆలయంలో కృష్ణ మూర్తి గురుస్వామి ఆధ్వర్యంలో జక్కుల విజయ్ నిర్వహించిన అయ్యప్ప స్వామి వారి పడిపూజలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన్ని గురుస్వామి ఆశీర్వదించారు.